



www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 21 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 154 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## హైదరాబాద్‌లలో వేకువజామున దంచికొట్టిన వాన



# రాజీవ్ విగ్రహం ఏర్పాటుపై దుమారం

**సచివాలయం ముందు ఏర్పాటుకు నిర్ణయం**
**తీవ్రగా తప్పుపట్టిన బిఆర్ఎస్ నేత కెటిఆర్**
**పెట్టి తీరుతాం..టచ్ చేస్తే అంతేనంటూ సిఎం రేవంత్ హెచ్చరిక**
**రాజీవ్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు**

హైదరాబాద్,ఆగస్టు 20(అక్షరం న్యూస్):





ప్రస్తుతం తెలంగాణలో విగ్రహాల వార్ నడుస్తోంది. విగ్రహాలకు సంబంధించి అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలన్న అధికార కాంగ్రెస్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంలో విపక్ష బిఆర్ఎస్ గట్టిగానే విమర్శలు చేస్తోంది. సమస్యలను పక్కదారి పట్టించే డ్రామాలంటూ బిజెపి మరోవైపు ఎదురుదాడికి తెగించింది. తాము అధికారంలెకి వస్తే సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఘాటు వ్యాఖ్యలు పెనుదుమా రాన్ని రేపుతున్నాయి. కేటీఆర్ కామెంట్స్‌పై రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ జాగ్రత్త అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సోమాజీగూడలో రాజీవ్ విగ్రహానికి సీఎం నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. కేటీఆర్‌పై విరుచుకుపడ్డారు. ఎవడికైనా చేతనైతే రాజీవ్ గాంధీ విగ్రహం ముట్టుకోండి. రాజీవ్ విగ్రహాన్ని ముడితే చెప్పు తెగే దాకా కొడుతాం.

# రుణమాఫీపై ప్రభుత్వం దోబూచులాట

22న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలకు బీఆర్ఎస్ పిలుపు
మండల, నియోజకవర్గ కేంద్రాల్లో ఆందోళనలు
వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు



**హైదరాబాద్,ఆగస్టు 20(అక్షరం న్యూస్):** రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 22వ తేదీన అన్ని మండల కేంద్రాలు,నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ధర్నాలు చేపట్టాలని బిఆర్ఎస్ శ్రేణులకు కెటిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతన్నలు కాంగ్రెస్ పార్టీ

# పేదల జీవితాల్లో మార్పు కోసం యత్నం

**సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు -బ్రాక్ ప్రతినిధులతో మంత్రి సీతక్క భేటీ**

హైదరాబాద్,ఆగస్టు 20 (అక్షరం న్యూస్):

నిరుపేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు. అయితే ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా అనుకున్న స్థాయిలో అభివృద్ధి ఫలాలు పేదలకు చేరటం లేదని అన్నారు. పలు దేశాల్లో గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక



# రుణమాఫీలో ఆలస్యం సరికాదు

**వ్యవసాయ రంగం రాష్ట్రానికి వెన్నముక**
**ప్రభుత్వ ఆశయం మేరకు బ్యాంకర్లు సహకరించాలి**
**బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి సూచనలు**



**హైదరాబాద్,ఆగస్టు 20(అక్షరం న్యూస్):**

రుణాల మాఫీలో వారం ఆలస్యమైనా ఫలితం ఉండదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రజా భవన్‌లో జరిగిన బ్యాంకర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక కామెంట్స్ చేశారు. లెక్కలు కాదు ఆత్మ ఉండాలన్నారు. ఇప్పటి వరకు రూ. 18 వేల కోట్లు బ్యాంకులకు అందించామని.. రైతులకు మాత్రం నేటి వరకు రూ. 7,500 కోట్లు మాత్రమే చేరాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలను వేగంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. వ్యవసాయ రంగం రాష్ట్రానికి వెన్నెముకగా భావిస్తామన్నారు. రుణమాఫీ, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం, భారీ మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయిస్తున్నామని భట్టి తెలిపారు. ఉచితంగా 24 గంటల విద్యుత్తును అందిస్తున్నామన్నారు. రెండు లక్షల రుణమాఫీ ద్వారా రైతులను రుణ విముక్తులను చేస్తున్నామని.. ఇది వ్యవసాయం అనుబంధ రంగాలను బలోపేతం చేస్తాయని చెప్పుకొచ్చారు.
వ్యవసాయంతో పాటు పారిశ్రామిక

# కవితకు బెయిల్ వచ్చేలా కాంగ్రెస్ యత్నాలు

**అభిషేక్ మను సింఘ్వికి అందుకే రాజ్యసభ పదవి**
**కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**



# ఎన్నికలకు ముందు కీలక నిర్ణయం

## కొత్త ఇమ్మిగ్రేషన్ కార్యక్రమానికి బైడెన్ శ్రీకారం

వాషింగ్టన్,ఆగస్ట్20:
అమెరికన్ సిటిజన్ షిప్ గల వారి ఇమ్మిగ్రెంట్ల జీవిత భాగస్వాములకు సిటిజన్ షిప్ కార్యక్రమాన్ని అధ్యక్షుడు జో బైడెన్ ప్రారంభించారు. చట్ట విరుద్ధంగా అమెరికాలోకి వచ్చి దీర్ఘకాలంగా పౌరసత్వం కోసం ఎదురు చూస్తున్న వారి కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వచ్చే నవంబర్ ఐదో తేదీన దేశాధ్యక్ష ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కొత్త ఇమ్మిగ్రేషన్ చట్టం అమలు చేయడం ప్రాధాన్యం సంతరించుకున్నది. ఈ చట్టంతో అమెరికా పౌరసత్వం గల భార్యతోపాటు ఇద్దరు పిల్లలతో జీవిస్తున్న మిగౌల్ అలెమన్ అనే ఉబెర్ డ్రైవర్ (39)కి అమెరికా పౌరసత్వం లభిస్తుంది. నాలుగేండ్ల వయస్సులోనే అలెమన్.. మెక్సికో నుంచి అమెరికాకు వచ్చాడు. మెక్సికోతోపాటు, ఎల్ సాల్వడార్, ఫిలిప్పైన్స్ తదితర దేశాల నుంచి చట్ట విరుద్ధంగా అమెరికాలోకి వచ్చిన ఇమ్మిగ్రేంట్లలో అలెమన్ ఒకరు. ఇటువంటి వారు అమెరికాలో లక్షల మంది అమెరికా పౌరసత్వం కోసం ఎదురు చూస్తున్నారు. అయితే, ఈ చట్టం అక్రమం అని రిపబ్లికన్ పార్టీ చెబుతోంది. జూన్ లో అమెరికా ప్రభుత్వం నిర్వహించిన సర్వే ప్రకారం ఐదు లక్షల మంది అమెరికా పౌరుల జీవిత భాగస్వాములు విదేశీ ఇమ్మిగ్రెంట్లు ఉన్నారని సమాచారం.



## జగన్ అక్రమాస్తుల కేసు

# విచారణ

**సెప్టెంబర్ 17కు వాయిదా వేసిన హైకోర్టు**



# కవితకు బెయిల్ వచ్చేలా కాంగ్రెస్ యత్నాలు

**హైదరాబాద్,ఆగస్టు 20(అక్షరం న్యూస్):**
లిక్కర్ కేసులో అరెస్టయి జైల్లో ఉన్న కల్వకుంట్ల కవితకు కాంగ్రెస్ పార్టీయే బెయిల్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వి యే కవితకు బెయిల్ ఇప్పించేందుకు కోర్టులో వాదనలు వినిపిస్తున్నారని చెప్పారు. అందుకు అనుగుణంగానే అభిషేక్ సింఘ్వికి తెలంగాణ నుండి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేయించారని తెలిపారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలతో కేసీఆర్ మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యారనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. కేసీఆర్ చెబితేనే కాంగ్రెస్ పార్టీలో ఎంపీ సీట్లు, ప్రభుత్వంలో మంత్రి పదవులిస్తున్నారని తెలిపారు. ఈ విషయం తెలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కేసీఆర్ ఫాంహౌజ్ కు క్యూ కడుతున్నారని వ్యాఖ్యనించారు. మంగళవారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలోని రావిరాల గ్రామంలో నిర్వహించిన సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో బండి సంజయ్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి.. రావిరాల సూర్యగిరి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని.. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు. ఇదే సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తనదైన శైలిలో కామెంట్స్ చేశారు కేంద్ర మంత్రి బండి సంజయ్. పదేపదే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం చేసుకోబోతున్నారంటూ

దుష్ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు బండారం బయటపడిందన్నారు. కాంగ్రెస్ నేతలే కేసీఆర్‌తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీయే లిక్కర్ కేసులో కవితకు బెయిల్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వి కవిత బెయిల్ కోసం కోర్టులో వాదిస్తున్నారని కేంద్ర మంత్రి చెప్పారు. అభిషేక్ సింఘ్వి పెద్ద న్యాయవాది, అనుభవజ్ఞుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు. ఆయన తెలంగాణ నుండి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి అవుతున్నాడంటే తెలంగాణ ప్రయోజనాల కోసం కోర్టులో, పార్లమెంట్‌లో గట్టిగా వాదిస్తారని అనుకున్నా. కానీ తీరా చూస్తే.. లిక్కర్ కేసులో అరెస్టై జైల్లో ఉన్న కల్వకుంట్ల కవితకు బెయిల్ ఇవ్వాలని వాదిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యాయనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? దీనిపై కాంగ్రెస్ పార్టీ నేతలు సమాధానం చెప్పాలి. ఇన్నాళ్ళు కేసీఆర్ కుటుంబ అవినీతిని బట్టబయలు చేస్తాం.. జైలుకు పంపిస్తామని బీరాలు పలికిన కాంగ్రెస్ నేతలు ఆ కుటుంబాన్ని ఎందుకు జైలుకు పంపలేదు? ఎందుకంటే కాంగ్రెస్‌తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నాయి కాబట్టి. అందుకే కాళేశ్వరం, డ్రగ్స్, మియాపూర్ భూములు, ఫోన్ ట్యాపింగ్ కేసులన్నీ అటకెక్కించారు. రెండు పార్టీలు ఒక్కటే. బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు కల్ల. బీఆర్ఎస్ అవినీతి, కుటుంబ పార్టీ. ఆ పార్టీతో పొత్తు ఉండదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి, కుటుంబ పార్టీలే. కాంగ్రెస్‌లోనే బీఆర్ఎస్ విలీనం తథ్యం.' అని బండి సంజయ్ అన్నారు. అవినీతి కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే పార్టీ బీజేపీ మాత్రమేనని బండి సంజయ్ అన్నారు. ఈ కారణంగానే బీజేపీని దెబ్బతీసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు. తాము 6 గ్యారంటీలు, రుణమాఫీపై నిలదీస్తుంటే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజీవ్ గాంధీ విగ్రహం పేరుతో లొల్లి చేస్తూ చర్చను పక్కదారి పట్టిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. సరైన సమయంలో సరైన గుణ పాఠం చెబుతారన్నారు. బీజేపీనే కవితకు బెయిల్ ఇప్పిస్తోందని చెప్పడం దుర్మార్గం అన్నారు. బెయిల్‌కు, బీజేపీకి ఏం సంబంధం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మాదిరిగా కోర్టులో కవిత బెయిల్ కోసం వాదిస్తున్నామా? అని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. బెయిల్ ఇచ్చేది కోర్టులు అని.. సుప్రీంకోర్టును ధిక్కరించేలా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఏమాత్రం సరికాదని వార్నింగ్ ఇచ్చారు. ఇదే సమయంలో బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల అంశంపై స్పందించారు కేంద్ర మంత్రి బండి సంజయ్. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే స్పందించిందన్నారు. హిందూ సమాజం జాగృతం కావాలని, జరుగుతున్న పరిణామాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. హిందూ సమాజం అంతా సంఘటితం కావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు .

# రాజీవ్ విగ్రహం ఏర్పాటుపై దుమారం

రాజీవ్ విగ్రహం ఎవరు ముడుతారో, ఎప్పుడు ముడుతారో చెపితే మా జగ్గారెడ్డిని పంపిస్తాం. తాగుబోతులు, దొంగల విగ్రహాలకు సచివాలయం ముందు స్థానం లేదు. తొందరలోనే రాజీవ్ విగ్రహాన్ని ఆవిష్కరించు కుందాం. పండగ వాతావరణంలో రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందాం. రాజీవ్ విగ్రహాన్ని పెడతామంటే తొలగిస్తామని కొందరు సన్నాసులు అంటున్నారు. అధికారం పోయినా బలుపు తగ్గలేదు. బలుపును తగ్గించే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటారు. వాళ్ల అయ్య విగ్రహం పెట్టుకోవాలని కేటీఆర్ అనుకుం టున్నాడు. వాళ్ల అయ్య పోయేదెప్పుడు? విగ్రహాన్ని పెట్టేదెప్పుడు. ఉద్యమం ముసుగులో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకొన్నారు. తాగుబోతు సన్నాసి విగ్రహం సెక్రటేరియట్ ముందు పెడుతారా?. తెలంగాణను దోచుకున్న దొంగ విగ్రహం పెట్టాలా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. పొద్దున లేస్తే తాగేవాడి విగ్రహాన్ని సెక్రటేరియట్ ముందు పెడుతారా? నీ అయ్య విగ్రహం కోసం రాజీవ్ విగ్రహాన్ని తొలగించాలని అంటావా?. అధికారంలోకి వస్తే అని మాట్లాడుతున్నాడు... బిడ్డా.. మీకు అధికారం ఇక కలనే.. ఇక మీరు చింతమడకకే పరిమితం. పదేళ్లు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టని వాళ్లు ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం గురించి మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9న సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే బాధ్యత మాది. మా చిత్తశుద్ధిని ఏ సన్నాసి శంకించనవసరం లేదు. విచక్షణ కోల్పోయి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం మిమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తుంది. కలలో కూడా నీకు అధికారం రాదు. పది సంవత్సరాల్లో తెలంగాణ తల్లి విగ్రహం గుర్తు రాలేదా? బీఆర్ఎస్ నాయకులు ఇష్టమున్నట్టు మాట్లాడితే సామాజిక బహిష్కరణ చేస్తాం. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో విప్లవాత్మక మార్పులకు మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలు ఆయన హయాంలోనే బలోపేతం అయ్యాయని తెలిపారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. పంజాగుట్టలోని రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా భారాస నేతలపై సీఎం మండిపడ్డారు. అధికారం పోయినా.. వారికి అహంకారం తగ్గలేదని విమర్శించారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని అంటున్నారని.. అనవసర ఆరోపణలు చేస్తే భారాస నేతలను తెలంగాణ సమాజం బహిష్కరిస్తుందని హెచ్చరించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని రాష్ట్రంలో ప్రారంభిస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను యంగ్ ఇండియా రెసిడెన్షియల్ అకాడమీలుగా మారుస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వి.హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వచ్చిన తొలిరోజే బాబాసాహెబ్ అంబేడ్కర్ సచివాలయం పరిసరాల్లోని చెత్తను తొలగిస్తా మని విమర్శించారు. నా మాటలు గుర్తుపెట్టుకో చీఫ్ మినిస్టర్ అని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. నీలాంటి ఢిల్లీ గులాములు తెలంగాణ ఆత్మగౌరవాన్ని, తెలంగాణ ఖ్యాతిని అర్థం చేసుకోలేరని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. చిన్న పిల్లల ముందు చెత్త మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి నైజం, వ్యక్తిత్వం ఆయన పెంపకాన్ని సూచిస్తుందని అన్నారు. మానసిక రుగ్మత నుంచి రేవంత్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని పరిస్థితులు ఎలా ఉన్నాయో వివరించేందుకు ఇవే తార్కాణాలు అని ట్విట్టర్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రెండు ఫొటోలను కూడా ఆయన షేర్ చేశారు. నిజామాబాద్‌లో పోలీసుల వేధింపులతో విసుగుచెందిన ఓ స్వీట్ షాపు యజమాని తన దుకాణాన్ని మూసివేస్తూ ఒక బ్యానర్ పెట్టారని తెలిపారు. ఒకవైపు ఇలా నిజామాబాద్‌లో చిన్న వ్యాపారులను వేధించడంలో బిజీగా ఉంటే.. మరోవైపు వరంగల్‌లోని రద్దీ రహదారిపై నిర్వహించిన కాంగ్రెస్ మంత్రి కొండా సురేఖ పుట్టిన రోజు వేడుకల్లో ఏసీపీ పాల్గొన్నారని వెల్లడించారు. ఈ వేడుకల్లో క్రాకర్స్ కాల్చడం వల్ల అమాయకులు గాయపడ్డారని మండిపడ్డారు.

# రుణమాఫీలో ఆలస్యం సరికాదు

రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతాంశంగా పరిగణిస్తుందన్నారు భట్టి విక్రమార్క. ఇన్నోవేటివ్ పాలసీలతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమెరికా, కొరియా దేశాల్లో పర్యటించి రూ. 36 వేల కోట్ల విలువైన ఎంఓఏలు కుదుర్చుకున్నారని డిప్యూటీ సీఎం వెల్లడించారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి కలుగుతుందని.. వారికి విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని బ్యాంకర్లను కోరారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు రూపంలో ఇవ్వనున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. వారికి సహకరించి పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడాలని బ్యాంకర్లకు సూచించారు భట్టి. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సుల విషయంలో వివిధ విభాగాల్లో బ్యాంకులు సానుకూల పనితీరును కనబరిచినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. మొదటి క్వార్టర్‌లోనే ప్రాథమిక రంగం కింద బ్యాంకులు ఇప్పటివరకు 40.62? వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రం నగదు నిల్వల నిష్పత్తి మొదటి క్వార్టర్‌లో 127. 29 శాతానికి మెరుగుపడడం మరో ఆసక్తికరమైన అంశం అని అన్నారు. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అని.. ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ ముందంజలో ఉండేలా తమ ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఉపముఖ్యమంత్రి చెప్పారు. వరి ఉత్పత్తిలో పెరుగుదల అంశం.. ఎఫ్‌సీఐకి వరిని సరఫరా చేసే రాష్ట్రాల్లో ప్రధాన రాష్ట్రంగా ఎదగడానికి వీలు కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగుకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. రాబోయే త్రైమాసికంలో నిర్దేశించిన రుణ ప్రణాళికను అధిగమించేందుకు బ్యాంకర్లు కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు భట్టి పేర్కొన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమెరికా, కొరియా దేశాల్లో పర్యటించి 36 వేల కోట్ల విలువైన ఎంఓఏలు కుదుర్చుకున్నారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి కలుగుతుంది. వారికి విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించండి. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు రూపంలో ఇవ్వనున్నాం. వారికి సహకరించి పారిశ్రామిక అభివృద్ధి చేయండి. 20 24-25 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్ లో ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సుల విషయంలో వివిధ విభాగాల్లో బ్యాంకులు సానుకూల పనితీరును కనబరిచినందుకు సంతోషిస్తున్నాను. మొదటి క్వార్టర్ లోనే ప్రాథమిక రంగం కింద బ్యాంకులో ఇప్పటివరకు 40.62శాతం వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం. రాష్ట్రం యొక్క నగదు నిల్వలనిష్పత్తి మొదటి క్వార్టర్లో 127. 29 శాతానికి మెరుగుపడడం మరో ఆసక్తికరమైన అంశం. ఇకపోతే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బ్యాంకర్లది కీలకపాత్ర అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతుల ఖాతాల్లో తప్పులు సరిదిద్ది వారికి లబ్ది చేకూరేలా చేయాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి మంత్రి తుమ్మల పాల్గొన్నారు. ఈ ఏడాది దేవుడి దయతో వర్షాలు పుష్కలంగా పడుతున్నాయని మంత్రి తుమ్మల అన్నారు. ఈ సంవత్సరం అధిక విస్తీర్ణంలో పంటలు సాగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కష్టకాలంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పథకం కింద రూ.18వేల కోట్లు ఇప్పటికే విడుదల చేసిందని తుమ్మల చెప్పుకొచ్చారు. కొంత మంది రైతులకు ఇంకా మాఫీ కాలేదని, అందుకు రకరకాల కారణాలు ఉన్నాయని చెప్పారు. వాటన్నింటినీ త్వరలోనే పరిష్కరించి రైతులకు తోడుగా నిలవాలని బ్యాంకర్లకు మంత్రి సూచించారు. నగదు జమ కాని రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన పని లేదని మంత్రి చెప్పుకొచ్చారు.గ్రామస్థాయిలో పని చేసే బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లను రైతుల రుణ ఖాతాల్లో తప్పులు సరిదిద్దేలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా బ్యాంకర్లను మంత్రి తుమ్మల కోరారు. రుణ మాఫీ చేయడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రుణమాఫీ కార్యక్రమాన్ని సంపూర్ణంగా పూర్తి చేయడానికి సహకారం అందించాలని బాధ్యత బ్యాంకర్ల ఉందన్నారు. అంకెలు చదువుకోవడానికి ప్రతి మూడు నెలలకోసారి మీటింగులు, బ్యాంకర్ల సదస్సు నిర్వహించడంలో అర్థం లేదని తుమ్మల పేర్కొన్నారు. రైతులు, పేదలు, నిమ్నవర్గాల ప్రజలకు పథకాల ద్వారా ఆర్థిక ఫలాలు అందేలా చేయడంలో కీలకంగా వ్యవరించాలని మంత్రి తుమ్మల బ్యాంకర్లను కోరారు.

## హైదరాబాద్‌లలో వేకువజామున

# దంచికొట్టిన వాన

### రోడ్లన్నీ జలమయం కావడంతో ఇక్కట్లు
### స్కూళ్లకు సెలవు ప్రకటించిన అధికారులు
### పార్సీగుట్టలో వరదకు ఓ వ్యక్తి గల్లంతు
### బయటకు రావద్దన నగరవాసులకు హెచ్చరిక

హైదరాబాద్,ఆగస్ట్20(ఆర్ఎన్ఎ): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షం దంచికొట్టింది. మంగళవారం వేకువజాము నుంచి కుండపోతగా వర్షం కురిసింది. ఆకాశానికి చిల్లులు పడ్డాయా అన్నట్లుగా పలు ప్రాంతాల్లో వర్షం కుమ్మరించింది. దీంతో హైదరాబాద్‌లో రహదారులన్నీ జలమయమయ్యాయి. ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. పలు ప్రాంతాల్లో వాహనాలు కొట్టుకుపోయాయి. పార్సిగుట్ట, సనత్‌నగర్‌లో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వర్షపు నీటిలో కొట్టుకుపోయారు. హైదరాబాద్‌లో మరో రెండు గంటలపాటు భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ వెల్లడించింది. నగరానికి ఎల్లో అలర్ట్ జారీచేసింది. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ పరిధిలోని విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. భారీ వర్షం కారణంగా స్కూళ్లు, కాలేజీలకు సెలవు ప్రకటిస్తున్నట్లు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల డీఈవోలు ఆదేశాలు జారీచేశారు. కాగా, పంజాగుట్టలోని అపార్టుమెంట్ సుఖ్ నివాస్ అపార్టుమెంటు వద్ద పిడుగుపడింది. షెడ్డుపై పిడుగు పడి కారు ధ్వంసమయింది. దీంతోపాటు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు,సిబ్బంది అప్రమత్తమ య్యారు. ప్రజలు అవసరమైతేనే తప్ప బయటకు రాకూడదని హెచ్చరించారు. తెల్లవారు జాము నుంచి హైదరాబాద్ వ్యాప్తంగా వాన దంచికొట్టడంతో దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. పార్సిగుట్టలో వర్షపు నీటిలో గుర్తుతెలియని వ్యక్తి గల్లంతయ్యాడు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, పంజాగుట్ట, అమీర్‌పేట, ఎస్ఆర్‌నగర్, కొంపల్లి, మాదాపూర్, దిల్‌సుఖ్‌నగర్, కొత్తపేట, సరూర్‌నగర్, ఎల్బీనగర్, నాగోల్, అల్కాపురి, వనస్థలిపురం, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట, అబ్దుల్లాపూర్‌మెట్ భారీ వర్షం కురిసింది. మలక్‌పేట, ఖైరతాబాద్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్ నగర్, అబిడ్స్, నాంపల్లి, కుత్బుల్లాపూర్, బాలానగర్, గాజులరామారం, జగద్గిరిగుట్ట, బహదూర్ పల్లి, సూరారం, సుచిత్ర, గుండ్ల పోచంపల్లి, పేట్ బషీరాబాద్, జీడిమెట్ల, నాగారం, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, కూకట్‌పల్లి, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్, కేపీహెచ్‌బీ కాలనీ, మూసాపేట, బాచుపల్లి, నిజాంపేట, ప్రగతినగర్, ముషీరాబాద్, రామ్‌నగర్, పార్సిగుట్ట, బౌద్ధనగర్‌లో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తున్నది. దీంతో రోడ్లలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. పలుచోట్ల మోకాలిలోతు వరకు నీరు చేరి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మలక్‌పేట రైల్వే స్టేషన్ వద్ద ఆర్వోబీ నీట మునగడంతో ఇరువైపులా భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. మలక్‌పేట రైల్వే స్టేషన్ నుంచి ముసారాంబాగ్, సంతోష్‌నగర్ వరకు, కోఠీ వైపు చాదర్‌ఘాట్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. ఇక ఉస్మానియా మెడికల్ కాలేజీవద్ద రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయింది. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పార్సిగుట్టలో భారీగా వరద రావడంతో పలు ప్రాంతాలు ప్రమాద అంచుల్లో ఉన్నాయి. గుర్తుతెలియని వ్యక్తి వర్షపు నీటిలో కొట్టుకుపోయారు. కొన్ని కార్లు కొట్టుకుపోయాయి. కాగా, నగరంలో మరో 2 గంటలపాటు భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరించింది. భారీ వర్షాలకు జీహెచ్ఎంసీ, డిజాస్టర్ సిబ్బంది అప్రమత్త మయ్యారు. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం కావడంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఏదైనా సమస్యకు టోల్‌ఫ్రీ 040-21111111, 9000113667కు సంప్రదించాలని తెలిపారు.



# రుణమాఫీపై ప్రభుత్వం దోబూచులాట

రుణమాఫీ ప్రయోజనం పొందకపోవడంతో ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే.. మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదని.. కార్యక్రమం కొనసాగుతుందని చెబుతున్నారని అన్నారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను అయోమయానికి, ఆవేదనకు గురిచేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు రెండు లక్షల వరకు రుణమాఫీని అందరికీ వర్తింపజేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఎన్నికలు కాగానే రైతు రుణమాఫీ కోసం రూ. 40 వేల కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పారని.. కానీ కేబినెట్ మాత్రం కేవలం 31 వేల కోట్లకు మాత్రమే అనుమతిచ్చిందని అన్నారు. ఇక బడ్జెట్‌లో 26 వేల కోట్లకు మాత్రమే ఆమోదం తెలిపి రైతులను మోసం చేశారని తెలిపారు. బడ్జెట్‌లో కేటాయించిన రూ. 26 వేల కోట్లలో నుంచి కేవలం 18 వేల కోట్ల రూపాయలే ఖర్చు చేసి రైతులను నిలువునా ముంచినట్లు తీవ్రంగా మండిపడ్డారు. రైతు రుణమాఫీ జరగక ఆందోళన చేస్తున్న రైతులకు అండగా ఉండాల్సింది పోయి.. మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులను మరింత గందరగోళానికి గురిచేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం 40? మంది రైతులకు కూడా రుణమాఫీ లబ్ధి చేకూరలేదని, క్షేత్రస్థాయి నుంచి తమకు సమాచారం అందిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి కారణంగా లక్షలాది మంది రైతన్నలు రోజు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీని వెంటనే చేయాలని, ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. డిసెంబర్ 9లోగా రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఆ తర్వాత ఆగస్టు 15 అంటూ మరోసారి మాట తప్పారని మండిపడ్డారు. అడ్డగోలు ఆంక్షలు పెట్టి రైతులకు రుణమాఫీ అందకుండా చేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. లక్షలాది మంది రైతన్నలకు అండగా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చేందుకే ఈనెల 22వ తేదీన అన్ని మండల కేంద్రాలతో పాటు నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతన్నలకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందే వరకు భారత రాష్ట్ర సమితి తరఫున ప్రభుత్వంపై పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# పేదల జీవితాల్లో మార్పు కోసం యత్నం

నిర్మూలన కోసం పని చేస్తున్న అంతర్జాతీయ సంస్థ బ్రాక్ ప్రతినిధులతో సచివాలయంలో మంగళవారం సమావేశమైన మంత్రి సీతక్క మాట్లాడుతూ మారు మూల ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి కల్పన వంటి రంగాల్లో పనిచేస్తున్న బ్రాక్, తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసిందని అన్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాల్లో ప్రజల స్థితిగతులను, అమలవుతున్న సంక్షేమ పథకాల తీరును క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన బ్రాక్ ఈ సమావేశంలో ఆ వివరాలను మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మారిన పరిస్థితులు అవసరాల నేపథ్యంలో పేదలు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని అన్నారు. పేదరికం నుంచి వచ్చిన నాకు పేదలతో పేగు బంధం ఉందని అన్నారు. సమాజంలో ఇంకా అసమానతలు కొనసాగుతున్నాయని తెలిపారు. నిరుపేదలకు అట్టడుగు, వర్గ ప్రజలకు కనీస వసతులు ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బహు రూపాల్లో పేదరికం ఇంకా కొనసాగటం బాధాకరమని అన్నారు. పేదరికన్ని రూపుమాపే దిశలో అంతా కలిసి పని చేయాలని కోరారు. అందరం అంకితభావంతో పని చేస్తే పేదరికం అనేది ఉండదని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన కోసం తమ ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని వివరించారు. క్షేత్రస్థాయిలో పథకాలు అమలవుతున్న తీరును బ్రాక్ వంటి సంస్థలు అధ్యయనం చేయడం అభినందనీయమని తెలిపారు. పేదరిక నిర్మూలన కోసం తమ పభుత్వం చేస్తున్న పోరాటంలో పాలుపంచుకోవాలని కోరారు. పేదలకు మెరుగైన విద్యా, వైద్యం, ఉపాధి కల్పనలో తమప్రభుత్వానికి చేయూత నివ్వాలని కోరారు. బ్రాక్ అడ్వైజర్ శ్వేతా బెనర్జీతో పాటు పలువు ప్రతినిధులను మంత్రి సీతక్క ఈ సందర్భంగా సన్మానించారు.

## జగన్ అక్రమాస్తుల కేసు

# విచారణ

**హైదరాబాద్,ఆగస్టు 20(అక్షరం న్యూస్):**
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల విచారణ మరోసారి వాయిదా పడింది. జగన్ అక్రమాస్తుల కేసుల విచారణను వేగవంతం చేయాలన్న పిల్‌పై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జగన్ కేసులప త్వరితగతిన విచారణ జరపాలని హరిరామ జోగయ్య పిల్ దాఖలు చేశారు. ఇప్పటికే జగన్‌తో పాటు సీబీఐకి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రజాప్రతినిధుల కేసులను త్వరితగతిన జరపాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయని పిటిషనర్ వాదించారు. ఈ క్రమంలో పిటిషన్లపై విచారణను సెప్టెంబర్ 17కు తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది.

మరోవైపు ఏపీ మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసు విచారణ నుంచి జస్టిస్ సంజయ్ కుమార్ తప్పుకొంటున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే.. జగన్ అక్రమాస్తుల కేసులకు సంబంధించి నమోదైన సీబీఐ కేసుల్లో తీర్పు వెలువడిన తర్వాతే ఈడీ కేసుల్లో తీర్పులు ఇవ్వాలని గతంలో తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. సీబీఐ, ఈడీ కేసులను విడివిడిగా లేదా సమాంతరంగా విచారించినా ఆ పద్ధతినే అనుసరించాలని అప్పట్లో స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పును గతేడాది మే నెలలో ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఆగస్టు 14న ఈడీ పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే.. కేసు ప్రారంభమైన వెంటనే తాను విచారణ నుంచి తప్పుకొంటున్నానని జస్టిస్ సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. వాదనలు వినిపించేందుకు ఇరుపక్షాల న్యాయవాదులు సిద్ధమవగా జస్టిస్ సంజీవ్ కుమార్ లేని ధర్మాసనం ముందు పిటిషన్‌ను లిస్ట్ చేయనున్నట్టు జస్టిస్ సంజీవ్ ఖన్నా వెల్లడించారు. సెప్టెంబరు 2 నుంచి మొదలయ్యే వారంలో సీజేఐ ఆదేశాల మేరకు మరో ధర్మాసనం ముందు లిస్ట్ చేయాలని ఆయన ఆదేశించారు.

# సచివాలయం ముందు విగ్రహం పెట్టి తీరుతాం

### రాజీవ్ విగ్రహాన్ని టచ్ చేస్తే చర్యలు తప్పవు
### ఘాటుగా హెచ్చరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట,ఆగస్టు 20: దేశంలో సాంకేతిక విప్లవం తెచ్చిన మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సెక్రెటేరియట్ ముందు ఏర్పాటు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అవగాహన లేకుండా మాజీ మంత్రి కేటీఆర్ రాజీవ్ విగ్రహాన్ని కూల్చివేస్తామని మాట్లాడడం సరికాదన్నారు. కేటీఆర్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని వార్నింగ్ ఇచ్చారు. దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన వ్యక్తి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని టచ్ చేసే ధైర్యం ఉందా అని అడిగారు. మాజీ సీఎం కేసీఆర్ ట్యూనింగ్ చేస్తే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మ్యూజిక్ ఇస్తున్నారని విమర్శించారు. రెండు పార్టీలు కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే వారికి వారు అవమాన పరచుకున్నట్లేనని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రుణమాఫీపై బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు చేశారు. రుణమాఫీపై రైతులు కంగారు పడొద్దని.. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. 2018 డిసెంబర్ 12వ తేదీ నుంచి 2023 డిసెంబర్ 9వ తేదీ లోపు రూ.2 లక్షలు రుణాలు పొందిన రైతులందరికీ రుణమాఫీ జరుగుతుందని స్పష్టం చేశారు. మంగళవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణలో రూ.2లక్షల రుణమాఫీ ఒకేసారి చేసిన ఘనత తమ ప్రభుత్వానిదని వివరించారు. పదేళ్లలో బీజేపీ, బీఆర్ఎస్ అధికారంలో ఉండి రైతులకు ఏం చేశారని ఆందోళన చేస్తున్నారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి ఓట్లు బదలాయింపు చేసుకున్న 8 సీట్లు దాటలేదని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని.. మిగిలినవి పూర్తి చేసే పనిలో ఉన్నామని అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా అక్కా చె÷-లలెలు సంతోషంగా బస్సులో ప్రయాణిచేందుకు కృషి చేసిన ఆర్టీసీ సిబ్బందికి అభినందనలు తెలిపారు. దాదాపు రూ. 15 కోట్లు ఆదాయం సమకూరిందని చెప్పారు.

# గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది

### -ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**
కొన్ని పొరపాట్ల వల్ల రుణమాఫీ వర్తించని రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని,వాటిని త్వరలోనే పరిష్కరించి వారికి రుణమాఫీ వర్తింపజేస్తామని, గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి సీఎం రేవంత్ రెడ్డి అప్పగించారని అని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ అన్నారు.వెల్గటూర్ మండల కేంద్రంలోనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం రోజున మండల స్థాయి వ్యవసాయ,రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి సిఎం రేవంత్ రెడ్డికి ఇవ్వడం జరిగిందని,రైతు రుణమాఫీ పైన మాజీ మంత్రులు కేటిఆర్,హరీష్ రావు మరియు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ప్రజలకు,రైతులకు అసత్యాలను చెప్తూ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని,2014 నుండి మీరు రైతులకు ఇచ్చిన ఏ మాటను అయినా నిలబెట్టుకున్నారా అని, దానిపైన శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని,మేము నూతనంగా అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు మూడు విడతల్లో రుణమాఫీ చేయడం జరిగిందని,10సంవత్సరాలు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ నాయకులు,మాజీ మంత్రి రైతులనుండి మిల్లర్లు బస్తకు 5 కిలోలు తాలు తప్ప పేరుతో కట్టింగ్ చేస్తుంటే కనీసం రైతుల దగ్గరకి కూడా వెళ్ళలేదనీ,ఇట్టి రుణమాఫీకి సంబంధించి కొన్ని పొరపాట్లు, కొంత మంది రైతులకు



రుణమాఫీ జరగలేదు అట్టి రైతులకు త్వరలోనే పరిష్కరించి వారికి సాధ్యమైనంత త్వరగా రుణమాఫీ అయ్యేలా చూస్తామని,అది మా బాధ్యత అని, రైతులు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని,అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణ మాఫీ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో 21 న జరిగే భారత్ బంద్ ను విజయవంతం చేయండి



**జ్యోతి నగర్ ఆగస్టు 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఈనెల 21న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా జాతీయ మాల మహానాడు ఇచ్చిన భారత్ బంద్ రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు పాల్గొనాలని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర నాయకులు దశరథం పిలుపునిచ్చారు. మంగళవారం గోదావరిఖని చౌరస్తా లోని మాల మహానాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీంకోర్టు శాస్త్రీయత లేకుండా ఇష్టానుసారంగా వర్గీకరణ పై తీర్పు చెప్పడం దళిత సంఘాలు ఖండించాలని, ఈ బందుకు విద్యార్థులు వ్యాపార వాణిజ్య రంగాలకు ఆర్టీసీ యాజమాన్యం ఆటో యూనియన్లు సోదరులు అన్ని రంగాలు ఉద్యోగస్తులు సహకరించి అందరూ భారత్ బందరు విజయవంతం చేయాలని మాల కుల బాంధవులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పిట్టల వెంకటి నంది నగేష్ ఎరుకల లింగమూర్తి ఎరుకల లక్ష్మణరావు అప్పాల పోషం మాలెం మధు సోగాల వెంకటి దాసరి రమేష్ బొమ్మక వెంకటేశ్వర్లు కొండ కుమార్ నంది నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.




**శేరిలింగంపల్లి ఆగస్టు 20 అక్షరం ప్రతినిధి**
రంగారెడ్డి జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ నిర్మాణ కౌన్సిల్ సమావేశం శేరిలింగంపల్లి పరిధిలోని కానామెట్ లో జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు
ఆటో డ్రైవర్స్ వృత్తిలో నిరుపేదలైన దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల పేదలు ఈ వృత్తిని ఎంచుకొని సుదూర ప్రాంతాల నుండి వచ్చి హైదరాబాదులో ఆటోలు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు వీరందరికీ ప్రభుత్వాన్ని నిర్ణయాల వల్ల తీవ్ర అన్యాయం జరుగుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరందరికీ పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశాడు. ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు రాక ప్రైవేటు ఫైనాన్స్లో ఆటోలు తీసుకొని కొంతమంది అద్దె ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్ల పైన ఆర్టీఏ అధికారులు ట్రాఫిక్ పోలీసులు జులుం కొనసాగుతున్నదని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మోటార్ వెహికల్ చట్టం వల్ల వీరి బ్రతుకులు ఆగమైపోతున్నాయని ఆయన ఆవేదన చెందారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు ఇతర అనేక రంగాల కార్మికులు పోరాడి కార్మిక సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసుకున్నారని ఆటో డ్రైవర్లు కూడా ఐక్యమత్యంతో పోరాడి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసుకునే విధంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.




**ఆటో డ్రైవర్లు ఐక్యమత్యంతో పోరాడాలి.**
రంగారెడ్డి జిల్లా ట్రాన్స్పోర్ట్ రంగం ప్రధాన కార్యదర్శి కే.చందు యాదవ్ మాట్లాడుతూ.. పోరాడకపోతే కార్మిక హక్కులు కాపాడుకోలేమని కార్మికులకు ఉన్నది కేవలం రెక్కలు మాత్రమే అని ఆ రెక్కల కష్టంతోనే సంపదను పోగు చేస్తుంటే పెట్టుబడుదారులు పాలకవర్గాలు ఆ సొమ్మును కాజేస్తున్నారని ఆయన మండిపడ్డారు. జిల్లాలో ఆటో రంగం కార్మికులను ఏకం చేయడానికి సంఘం నాయకులు నిరంతరం పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి మాట్లాడారు జిల్లాలో అనేక రంగా కార్మికులు తమ సమస్యలను పైన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ జిల్లాలో ఏఐటియుసి ఒక బలమైన సంఘం ఏర్పడబోతున్నదని ఆయన అన్నారు
ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి రామకృష్ణ మాట్లాడారు ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె చందు యాదవ్ తుపాకుల రాములు కృష్ణ నర్సిరెడ్డి నరేందర్ బాబురావు స్వామి బీచ్పల్లి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షునిగా నర్సిరెడ్డి ప్రధాన కార్యదర్శిగా కే చందు యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నరేందర్ ఉపాధ్యక్షులుగా ఈశ్వరయ్య బీచుపల్లి మొత్తం 31 మందితో నూతన కౌన్సిల్ ఏర్పడిందని జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ప్రకటించారు.

## దుబ్బపల్లి ప్రాంతం శివారులో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

ఏడుగురు అరెస్ట్, రూ. 20390/- నగదు, 03 బైక్ లు, 07 సెల్ ఫోన్లు స్వాధీనం



**జ్యోతి నగర్ ఆగస్టు 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి జిల్లా మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని దుబ్బపల్లి ప్రాంతంలోని చెట్లపొదల్లో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, ఎస్ఐ రవి ప్రసాద్ మరియు సిబ్బందితో పేకాట స్థావరం పైన రైడ్ చేసి-20390 రూపాయల నగదు, 03 బైక్ లు, 07 మొబైల్లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

**పట్టుబడిన నిందితుల వివరాలు**

1).జగనాద.చిన్న ,%o/శీ% సమ్మయ్య, 35 సంవత్సరాలు, %=/శీ%.దుబ్బపల్లి, మంథని మండలం
2).దాసరి.శ్యామ్, %o/శీ%.సుంకయ్య, వయస్సు:40 సంవత్సరాలు, %=/శీ%.దుబ్బపల్లి, మంథని
3).పూజారి.సమ్మయ్య , %o/శీ% రాములు, వయస్సు: 40 సంవత్సరాలు, %=/శీ% దుబ్బపల్లి, మంథని(%ఎంశ్రీ)
%4).పొల్లా.రాములు, %o/శీ% నాగయ్య, వయస్సు: 30 సంవత్సరాలు, %=/శీ% దుబ్బపల్లి,
5)..వెంకటేష్ ,%o/శీ% నాగయ్య, వయస్సు: 28 సంవత్సరాలు, %=/శీ% దుబ్బపల్లి, మంథని(%ఎంశ్రీ)
6).దాసరి.సంతోష్, %o/శీ%.ఎల్లయ్య, వయస్సు: 20%ఎతీం,తీ/శీ% దుబ్బపల్లి
7) పూజారి.బాబు,%o/శీ% గంగయ్య,వయస్సు:30సం.లు,%=/శీ% దుబ్బపల్లి

పట్టుబడిన వ్యక్తులను స్వాధీనం చేసుకున్న నగదు, మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం మంథని పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలకై ఉద్యమించండి

### ఈనెల 22న చలో హైదరాబాద్ లో పాల్గొనండి

### లిసిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్

**జ్యోతి నగర్ ఆగస్టు పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నో వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిది అధికారంచేజిక్కించుకున్నంక ప్రజలకు ఇచ్చిన వాగ్దానం తుంగలో తొక్కిందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ప్రచురించిన వాల్ పోస్టర్ ను మంగళవారం కార్యాలయంలో ఆవిష్కరించారు. లిఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూలి అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలనిఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలనిఅర్హులైన వారందరికీ ప్రభుత్వం వాగ్దానం ప్రకారం పెన్షన్లు ఇవ్వాలని జీవన భృతి ఇవ్వాలని
రైతాంగ రుణాలను రద్దు చేయాలని. కొత్త రుణాలు ఇవ్వాలి. పంట బీమా పథకం వెంటనే అమలు చేయాలని. వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా అందించాలి. 20 ఎకరాల లోపు ఉన్నవారిని ఎంపిక చేసి 10 ఎకరాల వరకు రైతు భరోసా అందించాలి.
కౌలు రైతులకు గుర్తించి నిర్దిష్ట చర్యలు చేపట్టాలి.
ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి.వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 జీవన భృతి వెంటనే అమలు చేయాలి. జీవన వ్యవసాయానికి అనుగుణంగా పెంచాలి.
భవన నిర్మాణ ఇత ఆసంగటిత కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలను అమలు చేయాలి.




కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులేజర్ చేయాలి. స్కాలరను ఫీజు రీయింబర్స్మెంట్. ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలి.నిరుద్యోగ ఖాళీలపై శ్వేత ప్రకారం ప్రకటించి. జాబ్ క్యాలండర్లను విడుదల చేయాలి.పోడు సాగుదారులందరికీ పట్టాలను. సాగు హక్కులను కల్పించాలి.
ఆటో కార్మికులకు ఏడాదికి 12,000 ఇవ్వాలి.సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. పై డిమాండ్ల సాధనకై లిఆగస్టు 22న హైదరాబాద్ ఇందిరా పార్కులో జరుగు ధర్నా ను జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారులి వివిధ డిమాండ్లతో కూడిన గోడ పత్రికను ఈరోజు ఆవిష్కరించడం జరిగింది లిఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా నాయకులు తోకల రమేష్, ఆడెపు శంకర్, గూడూరి వైకుంఠం, కలువల రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు

## గోదావరిఖనిలో ఘనంగా రాజీవ్ గాంధీ 80 వ జయంతి వేడుకలు



**జ్యోతి నగర్ ఆగస్టు 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
లిఈరోజు స్థానిక జిఎం ఆఫీస్ వద్దగల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బొంతల రాజేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లిముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ హాజరయ్యారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు.
కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారుఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...తన చివరి ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం ప్రాణాలు అర్పించిన అవిశ్రాంత ధీరుడు,నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్భాందవుడు, గాంధీ వారసత్వాన్ని పుచ్చుకొనిదేశాన్ని ప్రగతి బాటలో నడిపిన అజరామరుడులిసాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా పునాదులు వేసిన మేధావి అని అన్నారు.వారి ఆశయ సాధనకై పునరంకితం కావాలని,ఐటి రంగంలో ప్రపంచ దేశాలతో పోటీ పడి ముమ్ముందుకు సాగిపోవాలని, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి నివాళులు అర్పిస్తూ పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మహంకాళి స్వామి పెద్దలు ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారులి



# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు పంపిణీకి కృషి చేస్తా.

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.

### ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం.

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 20 అక్షరం న్యూస్**
జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు పంపిణీకి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హామీ ఇచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో జర్నలిస్టులు మంగళవారం ఎమ్మెల్యే విజయ రమణారావుకు పెద్దపల్లిలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ స్థలం గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల మంజూరుకు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోని జర్నలిస్టు సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

**ఎమ్మెల్యేకు జర్నలిస్టుల వినతి.**
ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతకింది చంద్రమొగిలి, నారాయణదాస్ అశోక్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలని, ఇండ్ల నిర్మాణాలకు రూ. 15 లక్షలు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ 10 గుంటలు ప్రభుత్వ స్థలం కేటాయించాలని, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు వెంటనే జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలోని అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో రూ. 10లక్షల వరకు చెల్లుబాటు అయ్యేలా హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రాష్ట్రమంతా



ఆర్టీసి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఎర్రోజు వేణుగోపాల్, గుడ్ల శ్రీనివాస్, లైసెట్టి రాజు, ప్రవీణ్ రెడ్డి, బెజ్జంకి నరేష్, గౌస్ పాషా, పులిపాక రామకృష్ణ, ఆరెల్లి మల్లేష్, వీరమల్ల విద్యాసాగర్, శివ చారి, ఆకుల రమేష్, బోనాల నాగ రాజు, చేగొండ రవి కుమార్, కలవెన రాజేందర్, నాగిశెట్టి శ్రీనివాస్, సాబీర్ పాషా, ఇబ్రహీం, తిరుపతి, అడిచెర్ల రమేష్, నగునూరి శ్రీనివాస్, పూరేళ్ళ శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందుతున్న హెూం గార్డ్ కి సీపీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు






**జ్యోతి నగర్ ఆగస్టు 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పోలీస్ శాఖలో గత 38సం,, లుగా హెూం గార్డ్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఎం. డి జమీల్ హెూం గార్డ్ ను మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, ఐపీఎస్ (ఐజీ) పూలమాల వేసి, శాలువా కప్పి సత్కరించారు..ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, మంచిర్యాల జోన్ హెూంగార్డ్స్ ఇంచార్జ్ ఏఆర్ ఎస్ఐ బీరమ్ సింగ్ ఉన్నారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సీసీ కెమెరాలు ప్రారంభించిన మనాలి ఠాకూర్





**జ్యోతి నగర్ ఆగస్టు 20 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

గోదావరిఖని పవర్ హౌస్ కాలనీలోని శ్రీ కాశివిశ్వేశ్వరా స్వామి దేవస్థానం లోని భక్తుల భద్రత దృష్ట్యా ఆలయం లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరా లు మంగళవారం ఉదయం రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ ప్రారంభించారు. సీసీ కెమెరాలు ఎర్పాటు చేయాలని ఆలయ కమిటీ సభ్యులు రామగుండము శాసనసభ్యులు సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి తెలియచేయగానే వారు వెంటనే స్పందించి ఆలయం లో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఎర్పాటు చేశారు..ఈ కార్యక్రమంలో పోలీసులు భక్తులు కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు మనాలికి ఠాకూర్ను శాలువాలతో సత్కరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే దానికి కారణం రాజీవ్ గాంధీ



**వెల్గటూర్ /జగిత్యాల/అక్షరం న్యూస్:-**

భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వెల్గటూర్ మండల కేంద్రంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని,దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే ఆనాడు రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేయడమే కారణమనీ, దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకితీసుకువచ్చారని,రక్షణ రంగంలో అత్యాధునిక ఆయుదాలను సమకూర్చి దేశాభివృద్ధికి దోహదపడ్డారనీ, వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 28 న శ్రీ లక్కాకులమ్మ జాతర బ్రహ్మోత్సవాలు

### జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 20(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ లక్కాకులమ్మ పురాతన దేవాలయంలో ప్రతియేడు శ్రావణమాసంలో జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా లక్కాకులమ్మ జాతర బ్రహ్మోత్సవాల పోస్టర్ ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఆవిష్కరించారు. లక్కాకులమ్మ జాతర వ్యవస్థాపక అధ్యక్షులు కుక్కమూడి ప్రభుదాస్, అధ్యక్షులు మండల రవీందర్ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో కలిశారు. ఈనెల 28 నుంచి 30 వరకు జరిగే లక్కాకులమ్మ జాతరకు రావాలని ఆహ్వానించారు. 28న మహాగణపతి పూజతో జాతర ప్రారంభమై, 29 న అమ్మవారికి అష్టోత్తర సహస్ర నామార్చనలు, అభిషేకములు, నిత్య కుంకుమ పూజలు, ముడుపులు సమర్పించుట, 30 న అమ్మవారికి అలంకరణ, ప్రత్యేక ముడుపులు, తీర్థ ప్రసాదాలు అందించనున్నారు. జాతర బ్రహ్మోత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా బి.పి.మండల్ వారోత్సవాల వేడుకలు

### భేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి ఆగస్టు 20 అక్షరం**

మండల్ కమీషన్ చైర్మన్ బి.పి.మండల్ వారోత్సవాల వేడుకల్లో భాగంగా 14వ రోజు షాద్ నగర్ లో తాలూకా బి.సి.సంక్షేమ సంఘం నాయకులు నడి కూడ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జై బి.సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల్ కమీషన్ రిపోర్ట్ ప్రకారం 40 (పాయింట్లు) ప్రతిపాదనలు అమలు పరచాలని అందుకోసం జీ.వో.లను వెంటనే విడుదల చేయాలని కేంద్రం , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది. అలాగే బీసీ లకు లోకల్ బాడి ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. రాబోయే లోకల్ బాడి ఎన్నికలలో బి.సిలు కార్పొరేటర్, మేయర్, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి లుగా పోటీ చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నడికూడ యాదగిరి యాదవ్ మాట్లాడుతూ బీసీ జాతి కోసం నిరంతరం కృషిచేసి న బీపీ మండల్ కు ఘనమైన నివాళులు అందించాలంటే తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై బీపీ మండల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ సంఘం నాయకులు అనమోని నరసింహులు యాదవ్, వెంకటేష్ యాదవ్, రాజు యాదవ్, శేఖర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ సంతోష్ యాదవ్ బీసీ సంఘాల నాయకులు, అభిమానులు కార్యకర్తలు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి

### క్రెడాయ్ సమావేశంలో మంత్రుల స్పష్టీకరణ

హైదరాబాద్,ఆగస్ట్20: గతంలో వైఎస్ ప్రభుత్వం చేపట్టిన పనుల వల్లే హైదరాబాద్ అభివృద్ధికి బీజం పడిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. క్రెడాయ్ నిర్వహించిన కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వల్లే అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడికి వచ్చాయి. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ కోసం కందుకూరు వైపు అభివృద్ధిపై దృష్టి పెట్టాం. అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి బీసీసీఐతో చర్చించాం. స్థిరాస్తి వ్యాపారుల సమస్యల్ని మంత్రిమండలి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను. భారాస ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది. ఒక్కో సమస్యను తీరుస్తూ వస్తున్నాం. సోనియా ఇచ్చిన తెలంగాణను ప్రపంచంతో పోటీ పడేలా చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం అని కోమటిరెడ్డి పేర్కొన్నారు. స్థిరాస్తి రంగ వ్యాపారులకు అండగా ఉంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. క్రెడాయ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం సంతోషకరమన్నారు. రాష్ట్రాన్ని మరో స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాజకీయాల్లోకి రాకముందు వైమానిక రంగంలో పని చేశాను. హైదరాబాద్ ప్రపంచ స్థాయిలో పోటీ పడుతుందనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. నగరానికి కృష్ణ, గోదావరి జలాలను తీసుకొచ్చిన ఘనత, మెట్రో నిర్మించిన ఘనత కాంగ్రెస్‌దేనని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

## సమస్యలను పక్కదారి పట్టించే చర్యలు

### కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లపై బండి విమర్శలు

**కరీంనగర్,ఆగస్టు 20:**

అధికార పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ, ఆరు గ్యారంటీ స్కీమ్‌ల హామీలపై చర్చను డైవర్ట్ చేయడానికే విగ్రహాల లొల్లిని తెరపైకి తీసుకొచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల సవాళ్లు, ప్రతి సవాళ్లు ప్రజల దృష్టిని మళ్ళించడానికే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతులు ఆందోళన చెందుతుంటే.. మీకు విగ్రహాల సమస్య వచ్చిందా అని ప్రశ్నించారు. విగ్రహాల సవాళ్ళతో ఏమైనా ఉపయోగం ఉందా అని నిలదీశారు. రైతు రుణమాఫీ ఒక బోగస్ అంటూ విమర్శించారు.ఆరు గ్యారంటీ స్కీమ్‌ల అమలుపై శ్వేత పత్రం విడుదల చేయాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# నినాదంగానే మిగిలిపోతున్న అభివృద్ధి !

విపక్షంలో ఉన్నప్పుడు కనిపించిన అనేకానేక సమస్యలను...అధికారంలో ఉన్నప్పుడు విస్మరిస్తున్నారు. ప్రజలు, రైతులు, నిరుద్యోగులు తదితర సమస్యలు అధికారంలోకి వచ్చాక వారికి కనిపించడం లేదు. ఇందుకు మోడీ కూడా మినహాయింపు కాదు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ అనేక రకాలుగా యూపిఎ ప్రభుత్వాన్ని విమర్శించి, మన్మోమన్ సింగ్‌ను మౌనసింగ్‌గా అభివర్ణించిన మోడీ ఇప్పుడు ప్రధాన సమస్యలను పట్టించుకోవడం లేదు. ఇప్పటికే పదేళ్ల పుణ్యకాలం గడిచిపోయింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవం జరుకున్నాం. ఇంకా రైతులు, నిరుద్యోగుల సమస్యలు రెట్టింపు అయ్యాయే తప్ప తగ్గలేదు.

మన నాయకులు కూడా నైతికంగా పతనమవుతూ వచ్చారు. అధికారమే పరమావధిగా రాజకీయాలు రాజ్యమేలుతున్నాయి. అధికారం కోసం సమాజాన్ని కులాలు, మతాల పేరిట ముక్కలు చెక్కలు చేశారు. తప్పుడు పనులు చేసే వారు కూడా కులాన్ని రక్షణ కవచంగా వాడుకోవడం మొదలెట్టారు. వజ్రోత్సవాల సందర్భంగా మన పతనాన్ని చూస్తే ఆవేదనే మిగులుతుంది. ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదు.నివారణకు చర్యలు తీసుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో చర్చించడం లేదు. పార్లమెంటులో చర్చించడం లేదు. అఖిలపక్షం ఏర్పాటు చేసి చర్చించడం లేదు. మోడీ పార్లమెంటులో కనిపించరు. ప్రజల్లోకి రారు. ప్రజలు తమస సమ్యలను ఎక్కడ చెప్పుకోవాలో తెలియడం లేదు. ప్రజల్లోకి వెళ్లి సమస్యలను ఆరా తీయడం లేదు. ఇలాగే పాలన కొనసాగిస్తే మరో 20 ఏళ్లయినా భారత్ బలపడదు. అత్యాచార ఘటనలు, పేపర్ లీకేజీలపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. పన్నులు వసూళ్లతో ప్రజలను పీల్చి పిప్పి చేయడం తప్ప మరో ధ్యాస బిజెపి పాలకులకు కనిపించడం లేదు. ఈ దశలో భారతదేశం స్వాతంత్ర్యోత్సవాలను పురస్కరించుకుని 78 ఏళ్ళు అవుతున్న సందర్భంగా దేశ విదేశాల్లోనూ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఊరూవాడా మువ్వన్నెల జెండా రెపరెప లాడింది. ప్రజలు తమ దేశభక్తిని మనసారా చాటారు. ఈ స్ఫూర్తిని ఇంకా ముందుకు తీసుకుని పోవాలని ప్రజలు మాత్రమే సంకల్పం ప్రకటించారు. పాలకులు ఇక తమ రాజకీయాలను పక్కన పెట్టి దేశంకోసం శ్రమించాల్సిన సమయమిది. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక, ఆర్థిక న్యాయానికి విలువనిచ్చే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర గ్రూపులు స్వార్థపర రాజకీయశక్తులతో పోరాడేందుకు సమైక్యంగా కృషి చేయాలి. అప్పుడే పోరాట యోధులు సాధించి పెట్టిన స్వాతంత్ర్య లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళ గలుగుతాం. ఆధునిక కాలంలో ఒక స్వతంత్ర దేశం సాధించిన పురోగతిని అంచనా వేయడానికి 78 ఏళ్ల సుదీర్ఘ కాలం సరిగ్గా సరిపోతుంది. మనం సంబరంగా జరుపుకుంటున్న ఈ ఉత్సవాలను పునఃసమీక్షించు కుని ముందుకు సాగాల్సి ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు పూర్తయినా ఇంకా దారిద్ర్యం పోలేదు. పేదలు పేదలుగా ఉంటున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధిని సాధించాం. ఆర్థికంగా కూడా పురోగమించాం. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మన దేశ వార్షిక బడ్జెట్ 250 కోట్లు దాటలేదు. ఇందులో దాదాపు 30 కోట్ల ద్రవ్యలోటు ఉంది. ఇప్పుడు దేశ వార్షిక బడ్జెట్ దాదాపు 30 లక్షల కోట్ల వరకు ఉంది. వార్షిక ఆదాయం 170 కోట్ల వరకు మాత్రమే ఉన్నప్పటికీ నాటి పాలకులు ప్రభుత్వరంగ సంస్థలను, సాగునీటి ప్రాజెక్టులను చేపట్టారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వాటిని పూర్తి చేశారు. ఇప్పుడు ప్రభుత్వ ఆదాయం ఇబ్బడిముబ్బడి గా పెరిగినప్పటికీ దశాబ్దాల క్రితం ఏర్పాటైన ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముకుంటున్నాం. ఉపాధి ఉద్యోగ రంగాలను దెబ్బతీస్తున్నాం. దేశం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోందని చెప్పుకొంటున్న పాలకులే పేదరికం పేరిట

ఉచిత పథకాలకు తెర తీస్తున్నారు. మరోవైపు లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలను మాఫీ చేస్తున్నాం. ప్పుడు రాష్ట్రాల్లో గానీ, కేంద్రంలో గానీ అధికారంలో ఉన్నవారెవరూ 1947కి ముందు పుట్టినవాళ్లు కారు. ప్రజా జీవితంలో ఉన్నత ప్రమాణాలు అంటే ఎలా ఉంటాయో చెప్పేవారు కూడా లేరు. ఎవరైనా చెప్పడానికి ప్రయత్నించినా ఎగతాళికి గురవుతున్నారు. అత్యంత దుర్భరమైన దారిద్ర్యం నెలకొన్న, వ్యాధులతో కునారిల్లుతున్న, నిరక్షరాస్యులైన ప్రజలతో నిండిన ఒక దేశంలో ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మించాలని భారతదేశంలో అధికారంలోకి వచ్చిన కొత్త పాలక వర్గాలు భావించాయి. రెండు శతాబ్దాల పాటు సాగిన వలస పాలనతో దేశం మొత్తంగా కుంగుబాటుకు గురైంది. అభివృద్ధి వెనుకపట్టు పట్టింది. స్వాతంత్యానికి ముందు అర్ధ శతాబ్దంలో వ్యవసాయ జనాభా తలసరి ఆదాయం పూర్తిగా క్షీణించింది. 1950లో రాజ్యాంగాన్ని ఆమోదించడం, పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేయడం స్వతంత్ర భారతదేశం సాధించిన ముఖ్యమైన విజయం. నయా ఉదారవాద విధానాలకు మారడంతో, మూడు దశాబ్దాల క్రితం వరుసగా వచ్చిన ప్రభుత్వాలు సంపన్నులను మరింత సంపన్నులుగా తయారు చేసే అభివృద్ధి పంథాను పెంచి పోషిస్తూ వచ్చాయి. బూర్జువా సంస్థలకు, వారితో కుమ్మక్కైన – అంతర్జాతీయ ఆర్థిక పెట్టుబడిదారులకు అనుకూలంగా లొంగి వుండేటువంటి విధానాల రూపకల్పన

పెరుగుతూ వచ్చింది. మోడీ ప్రభుత్వం కూడా గత ఎనిమిదేళ్ళ కాలంలో నయా ఉదారవాద విధానాలను దూకుడుగా అమలు చేసింది. దీనివల్ల పరిస్థితులు మరింత అధ్వాన్నంగా మారాయి.ప్రజారోగ్య వ్యవస్థ, ప్రభుత్వ విద్యా వ్యవస్థల్లో అభివృద్ధి, విస్తరణకు సంబంధించి వైఫల్యం నెలకొంది. ఇన్నేళ్ల తర్వాత కూడా, ప్రజారోగ్యంపై పెట్టే ఖర్చు జిడిపిలో కేవలం ఒకే ఒక్క శాతంగా వుంది. ప్రపంచంలోనే చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మనదేనంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా రూపాయి పతనాన్ని అడ్డుకోలేక పోతున్నాం. ఆర్థిక, సామాజిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం సఫలీకృతం కాలేదంటూ రాజ్యాంగం తుది ముసాయి దాను ఆమోదించిన సమయంలోనే 1949లో రాజ్యాంగ నిర్ణాయక అసెంబ్లీలో డాక్టర్ అంబేద్కర్ హెచ్చరించారు. బడా కార్పొరేట్ సొమ్ము రాజకీయ వ్యవస్థను కాలుష్యం చేస్తోంది. రాజ్యాంగం లో పొందుపరచబడిన విలువలు అన్నీ కూడా తీవ్ర దిగ్బంధాన్ని ఎదుర్కొంటున్నాయి. మరింత మెరుగైన జీవితం కావాలన్న ప్రజల ఆకాంక్షలునెరవేరడం లేదు. బతకడమే భారంగా మారేలా విధానాలు ఉన్నాయి. మెరుగైన పాలన కోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర గ్రూపులు సమైక్యంగా వుండేందుకు ప్రయత్నాలు చేయాలి. అప్పుడే స్వాతంత్ర్య ఉద్యమ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళగలుగుతాం. దేశాన్ని వేగంగా ముందుకు తీసుకుని వెళ్లగలం. కార్పొరేట్లకు దోచిపెట్టే దేశ సంపదను అడ్డుకోవాల్సిందే. అప్పుడే ప్రజలకు ఈ దేశ ఆస్తులపై హక్కు లభిస్తుంది. అందరికీ ఆహారం, కూడు, గుడ్డా, నివాసం వంటి లక్ష్యాలను చేరుకోవాలి. ఉద్యోగం లేదా ఉపాధి అన్నది హక్కుగా రావాలి. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బును దుబారా చేయకుండా నిరోధించాలి. పాలకులు తమ జేబులోంచి ఇస్తున్నట్లుగా చేస్తున్న పందేరాలకు అడ్డుకట్ట వేయాలి. అభివృద్ధి పనులకే సొమ్మును వినియోగించాలి. అప్పుడే దేశ మనుగడ సాగిస్తుంది.

# రైతురుణ మాఫీపై దొంగ లెక్కలు

### మంత్రి ఉత్తమ్ సమాధానమే దీనికి జవాబు
### రాజీవ్ విగ్రహం పెట్టడం దారుణం
### మేం వచ్చాక తొలగిస్తామన్న జగదీశ్ రెడ్డి




హైదరాబాద్,ఆగస్టు 20: కాంగ్రెస్ పాలనపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పగటి దొంగలా దొరికిందని ఆరోపించారు. మంగళ వారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ఆ పార్టీ విధానాలపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..17 లక్షల 13 వేల మందికి రుణ మాఫీ చేయలేదని స్వయంగా మంత్రి ఉత్తమ్ ఒప్పుకున్నారు. రూ.31 వేల కోట్లు పూర్తిగా చేయటానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.ఇది ఏ తేదీలోపు చేస్తారో స్పష్టంగా హామీ ఇవ్వాలన్నారు. సీఎం రుణ మాఫీ పూర్తయిందని డ్యాన్సులు చేస్తు న్నారు. మంత్రులు మరోలా మాట్లాడుతున్నారని విమర్శించారు. సీఎం చెప్పింది అబద్ధమని ఉత్తమ్ మాట లతో అర్థమవుతున్నది. ఇప్పుడు రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తావా? చెంపలు వేసుకుంటావా? అని సూటిగా ప్రశ్నించారు. ప్రతిపక్షంగా ఇంకా మేము పని మొదలు పెట్టలేదు. ముందు ముందు మా తడఖా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. ల్గ÷తులు ఆందోళన చేస్తే భయపెట్టిస్తారు. పోలీస్ స్టేషన్‌లో పెడతారు. మీరు ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ మాత్రం రైతులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలన్న మా డిమాండ్ పై సీఎం రేవంత్ తెలివి లేకుండా మాట్లాడుతున్నారు. తెలంగాణ సోయి, ఆత్మ లేని వ్యక్తులు సచివాలయంలో ఉండటం ఖర్మ అని ప్రజలు అనుకుంటున్నారు. ఖచ్చితంగా మేము అధికారం లోకి రాగానే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామన్నారు. రాజీవ్ విగ్రహాన్ని గాంధీ భవన్‌లో లేదంటే రేవంత్ తన ఇంట్లోనో పెట్టుకోవాలని సూచించారు. సీఎం పదవిలో ఉండి తెలంగాణ తల్లిపై చిల్లర మాటలు మాట్లాడుతున్నాడు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధమని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ నోటి నుంచి ఒక్కసారైనా తెలంగాణ పదం ఉచ్ఛరించారా? ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణకు ఏమి ఇచ్చారని నిలదీశారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం ముందు పెట్టాలని ప్రొఫెసర్ హరగోపాల్ రాహుల్ గాంధీకి లేఖ రాశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై కోదండ రామ్ స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు పైళ్లా శేఖర్ రెడ్డి, గాదరి కిశోర్ కుమార్, బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్ రెడ్డి, ఒంటెద్దు నరసింహా రెడ్డి ఉన్నారు.

## హైడ్రాలో అధికారులపై చర్యలు తీసుకోరా

### సామాన్యులనే బలిపశువులను చేస్తే సహించం
### అవసరమైతే మరో తెలంగాణ ఉద్యమం మొదలు పెడతాం
### కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి హెచ్చరిక

హైదరాబాద్,ఆగస్ట్20: హైడ్రా ఆలోచన బాగున్నా.. ఆచరణలో అది సాధ్యం కావడం లేదని భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. హైడ్రా వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోకుండా సామాన్యులపై పడడం సరికాదన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రాతో మరో తెలంగాణ ఉద్యమం మొదలు పెడతామని మెచ్చరించారు. భూమి కొనుగోలు చేసినప్పుడు చాలా మందికి అది ఏ పరిధిలోనిది అనేది తెలియదు. హెచ్ఎండీఏ పరిధిలో భూమి ఉందా? అనుమతులున్నాయా? లోన్ వస్తుందా? అనేది మాత్రమే ప్రజలు చూస్తారు. రియల్టర్లకు అనుమతులు ఎవరిచ్చారు?లేఔట్ వేసేందుకు పర్మిషన్లు ఇచ్చిందెవరు? ప్రభుత్వ అనుమతులతోనే ప్రజలు గతంలో భూములు, ప్లాట్లు కొన్నారు. బఫర్ జోన్లు, చెరువులు, శిఖం భూములని తెలియకుండా, ప్రభుత్వ అనుమతులు లేకుండానే రియల్టర్ల చేతుల్లోకి వెళ్లాయా? ప్రభుత్వానికి తెలియకుండానే ఎఫ్‌టీఎల్ ప్రకారం డాక్యుమెంట్లు ఎలా తయారయ్యాయి? అనుమతి లేకుండానే లేఔట్లు ఎలా అయ్యాయి?ఇళ్ల నిర్మాణంతో పాటు ప్లాట్లు ఎలా అమ్ముడయ్యాయి? దానికి బాధ్యులెవరు? అనుమతి ఇచ్చిన జీహెచ్ఎంసీది తప్పా? కమిషనర్లది తప్పా?బఫర్ జోన్లు, చెరువులు, శిఖం భూములని తెలిసి అనుమతులు ఎలా ఇచ్చారన్నది తెలపాలని అన్నారు. బాధ్యులైన అధికారులపై సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌లు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో చెప్పాలి. చెరువులు, బఫర్ జోన్లు, శిఖం భూములంటూ ఏ ప్రాతిపదికన ఇళ్లు కూలుస్తున్నారు? గతంలో అనుమతులు ఇచ్చిన అధికారులను వదిలేసి.. సామాన్యులపై పడటం ప్రజాపాలన అవుతుందా?ఇష్టారీతిన డాక్యుమెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు ఉండవా అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారుతున్నా.. ప్రజల తలరాతలు మారడం లేదు. హైడ్రా కొత్తగా సాధించిందేమీ లేదు.. సామాన్యుల బతుకులు కూల్చడం తప్ప. హైడ్రాపై మరో తెలంగాణ ఉద్యమం మొదలు పెడతాం అని వెంకటరమణారెడ్డి అన్నారు.

# ఓటరు జాబితా సవరణ-2025 ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయాలి...

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 20 (అక్షరంన్యూస్)**

ఓటరు జాబితా సవరణ-2025 ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో ఓటరు జాబితా సవరణ, ప్రజావాణి అర్జీల పరిష్కారం పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హత గల ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 20 నుండి 18 అక్టోబర్ వరకు బూత్ స్థాయి అధికారులచే హౌజ్ తో హౌజ్ వేరిఫికేషన్, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, సెక్షన్ల రికాస్టింగ్ తదితర ప్రక్రియ లు పూర్తయ్యేలా చూడాలన్నారు. 19 అక్టోబర్ నుండి 28 అక్టోబర్ వరకు ఫార్మాట్ 1 నుండి 8 ల తయారు, ఇంటిగ్రేటెడ్ డ్రాఫ్ట్ రోల్ తయారుచేయాలన్నారు. 29 అక్టోబర్ న ఇంటిగ్రేటెడ్ డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ పబ్లికేషన్ చేయాలన్నారు. 29 అక్టోబర్ నుండి 28 నవంబర్ వరకు అభ్యంతరాలు స్వీకరించాలని, 24 డిసెంబర్ లోగా అభ్యంతరాల పరిష్కారం చేపట్టాలని, 6 జనవరి, 2025 న తుది ఎలక్టోరల్ రోల్ పబ్లికేషన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. బూత్ స్థాయి అధికారుల ఖాళీలు ఉంటే వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. నియామకం లో మార్గదర్శకాలు పాటించాలన్నారు. ఇంటింటి ధ్రువీకరణ లో జాగ్రత్తలు తీసుకోవాలని, 10 మంది కంటే ఎక్కువ ఉన్న ఇంట్లో క్రొత్త వారి నమోదు, లేనివారి తొలగింపు నిబంధనల మేరకు చేయాలన్నారు. కొత్త ఓటర్ల నమోదులో 1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే వారినీ పరిగణనలోకి తీసుకోవాలన్నారు. దరఖాస్తుల ఆమోదం, తిరస్కరణలకు సంబంధించి ఆధారాలు పటిష్టంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలు ప్రయివేటు భవనాల్లో ఉన్నవి, ప్రభుత్వ భవనాల్లో ఉండి, శిథిలావస్థలో ఉన్నవి, ఓటర్లకు 2 కి.మీ. దూరంలో ఉన్న పోలింగ్ కేంద్రాల మార్పుకు సంబంధించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఆక్జిల్లరి పోలింగ్ కేంద్రాలను క్రొత్త పోలింగ్ కేంద్రాలుగా ప్రతిపాదనలు పంపాలన్నారు. దరఖాస్తుల పరిష్కారం పెండింగులో లేకుండా చూడాలన్నారు.

మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి స్పందన బాగుందని, కలెక్టరేట్ కు వచ్చే అర్జీలు చాలా తగ్గాయని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అర్జీల సమర్పణ పెరిగిందని, నమ్మకంతో వచ్చే అర్జీదారులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. ప్రజావాణి లో మండల స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని, హాజరు నివేదికలో అధికారి స్థాయి పొందుపర్చాలని ఆయన తెలిపారు. శుక్రవారం కల్లా వచ్చిన అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అర్జీదారులు అధికారుల స్పందనతో సంతృప్తి చెందేలా చూడాలని ఆయన అన్నారు. మండల అభివృద్ధి అధికారి కార్యాలయాల్లో ప్రజాపాలన కౌంటర్ల పునరుద్ధరణ చేయాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, జిల్లాలోని తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు

### -ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మహిళ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చేర్ల పద్మ

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఆగస్టు 20 (అక్షరం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల పట్టణంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాముని వనిత ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు చేర్ల పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్ల పద్మ మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధానమంత్రి భారతరత్న రాజీవ్ గాంధీ బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాల ఆదుకున్నాడని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన మహానుభావుడని ఐటీ రంగాన్ని పునాది వేసిన మహనీయుడు నిరుపేదల పక్షాన నిలబడిన ఆదర్శమూర్తివని ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన వ్యక్తి మన రాజీవ్ గాంధీ అని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాముని వనిత తో పాటు జిల్లా వైస్ ప్రెసిడెంట్ సానియా, బ్లాక్ ప్రెసిడెంట్ రమాదేవి, మండల అధ్యక్షురాలు హారిక రెడ్డి, లత, రాజ్యలక్ష్మి , అరుణ, సుధా, సరిత, రోజా మరియు వార్డ్ అధ్యక్షురాలు గ్రామ శాఖ అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## ఆర్‌బిఎస్ కే వారిచే విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు ..



**ఖమ్మం/ వైరా ఆగస్టు 20 (అక్షరంన్యూస్)**

ఏన్కూర్ జడ్పిహెచ్ఎస్ లో ఆర్బీఎస్కే డాక్టర్ల బృందం పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. విద్యార్థుల కంటి చూపుకు సంబంధించిన పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు కూడా ఇవ్వడం జరిగింది. కంటి దోషములు ఉన్న ఇద్దరు విద్యార్థులను ఖమ్మం హాస్పిటల్ పంపనున్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ జి సతీష్, డాక్టర్ సాయి మనిత, జే సంజీవరావు ,యాసీన్ సుల్తానా, సత్యవతి, ఉపాధ్యాయులు పి వీరయ్య, రాంబాబు, భీం సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.


## వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి - కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 20/ అక్షరం న్యూస్ :**

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ లో వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న పలు ప్రాంతాలను కార్పొరేటర్ సందర్శించారు ఈ సందర్భంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. డివిజన్ పరిధిలోని కాటేదాన్, బంజారా కాలనీ, దుర్గా నగర్, ఎన్టీఆర్ నగర్, శ్రీరామ్ కాలనీలలో దెబ్బతిన్న సిసి రోడ్లు ఇళ్లలోకి చేరిన వరదనీటి సమస్యలకు జిహెచ్ఎంసి ఎమర్జెన్సీ టీం వర్షం నీటిని బోర్లతో మళ్లించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రానున్న ఐదు రోజులు వర్షాలు ఉండనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మున్సిపల్ సిబ్బంది సహకారం అందించాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే తనకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, భాను, పార్టీ నాయకులు బుచ్చి రెడ్డి, పోలీసు మల్లేష్, బబ్లూ, చందు నాయకు, శేఖర్ రాజు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను సన్మానించిన మణికొండ ముస్లిం సోదరులు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 20/ అక్షరం న్యూస్ :**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ముస్లింలకు అండగా ఉంటానని నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ముస్లిం మైనార్టీలకు స్మశాన వాటిక ఏర్పాటు కోసం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తో మాట్లాడాలని కోరడంతో ఎమ్మెల్యే కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. దీంతో మంగళవారం మణికొండ మున్సిపాలిటీకి చెందిన ముస్లిం మైనారిటీ సోదరులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్లాంపూర్ సర్వేనెంబర్ 44 లో గల ఐదు ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. సాధ్యమైనంత వరకు నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం స్మశానవాటికకు సహకరించిన మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్ ను మున్సిపాలిటీ కౌన్సిలర్ కె. రామకృష్ణ రెడ్డిని ముస్లిం సోదరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ నాయకులు మహమ్మద్ బషీర్, మున్సిపాలిటీ నాయకులు బుదోళ్ల శ్రీరాములు, ఏర్పుల కుమార్, శ్రవణ్, గంగాధర్, ఆరిఫ్, సాయ్యద్ అబ్దుల్ రహీం, మహమ్మద్ అమీర్, మహమ్మద్ అజాహార్, మహమ్మద్ అమ్మద్, మహామ్మద్ అలీ, అక్బర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార బాధితురాలికి సంఘీభావంగా కొవ్వొత్తుల ర్యాలీ చేసిన విద్యార్థులు




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 20/ అక్షరం న్యూస్ :**

మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన వైఖరి అనుసరించాలని సిబిఐటి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సివి నరసింహులు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం గనేశ్వర్ రావులు అన్నారు. ఇటీవల అత్యాచార బాధితురాలికి సంఘీభావంగా వారు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాధితులకు అండగా ఉంటామని అన్నారు. బాధితులకు న్యాయం జరగాలని ఇలాంటి నేరాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాధితులకు మద్దతుగా వేలిముద్రల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం న్యాయం కోసం డిమాండ్ చేస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో 400 మందికి పైగా విద్యార్థులతో పాటు డాక్టర్ జి విజయలక్ష్మి, డాక్టర్ ఎ సత్యవతి, అధ్యాపకులు ప్రొఫెసర్ కె జగన్నాధరావు, రాధాకృష్ణ ప్రసాద్, డాక్టర్ జివిఎన్ ఆర్ ప్రసాద్, విద్యార్థి అధ్యక్షులు అఖిలేష్ రెడ్డి, ఎల్.ఈశ్వరాదిత్య, కె.శివాత్మిక రెడ్డి, సిబిఐటి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలి

### - బీజేఎంసీ మేయర్ లతా ప్రేమ్‌గౌడ్




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 20/ అక్షరం న్యూస్ :

మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ లతా ప్రేమ్ గౌడ్ అన్నారు. ఇటీవల కలకత్తాలో జరిగిన డాక్టర్ ఘటన పట్ల ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ కార్పొరేషన్ లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. సమాజంలో మహిళల పట్ల అఘాయిత్యాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయన్నారు. ఇలాంటి అఘాయిత్యాలు చోటు చేసుకోకుండా ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలన్నారు. మహిళలంటే కేవలం ఆట బొమ్మలా కాకుండా నేటి సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఆటల పోటీల తేదీలు ఖరారు ఎంఈఓ



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 20(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పొత్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య ఆధ్వర్యంలో ఎస్ జి ఎఫ్ ఐ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య మాట్లాడుతూ మండల స్థాయి కబడ్డీ, కోకో, వాలీబాల్, మరియు అథ్లెటిక్స్ ఈవెంట్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని. ఈ యొక్క గేమ్స్ ఈనెల 23, 24 శుక్ర శనివారాలలో నిర్వహించబడతాయి. 23. 8 2024 శుక్రవారం రోజున బాయ్స్ మరియు 24 8 2024 శనివారం రోజున గర్ల్స్ ఆటలు ఉంటాయి. ఈ యొక్క ఆటలో రెండు విభాగాలుగా విభజించడం జరిగింది. అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ అండర్ 17 బాయ్స్ అండ్ గర్ల్స్ ఈ యొక్క గేమ్స్ లో పాల్గొనే విద్యార్థులు అండర్ 17 వారు01-01-2008 తర్వాత మరియు అండర్ 14 వారు 1 -1-2011 తరువాత జన్మించిన వారు అయి ఉండాలి. డేట్ అఫ్ బర్త్ అండ్ స్టడీ సర్టిఫికెట్స్ తో రాగలరు. కబడ్డీ అండర్ 14 బాయ్స్ 51 కేజీ అండర్ 14 గర్ల్స్ 48 కేజెస్ అండర్ 17 బాయ్స్ 57 కేజీ అండర్ 17 గర్ల్స్ 53 కేజెస్ లోపు బరువు కలిగి ఉండాలి. ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్.ఎం శ్రీ సాంబయ్య మరియు పీడీస్ హరికృష్ణ విష్ణు రాజేందర్ రెడ్డి సదానందం స్వరూప కుమారస్వామిలు పాల్గొన్నారు. వివరాల కోసం 9908716070 నంబర్ కువి సంప్రదించగలరని అన్నారు.

## రాజేంద్రనగర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి


### - సీఎంను కలిసి కోరిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 20/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ మేరకు నిధులు కేటాయించాలని సీఎం నివాసానికి ఎమ్మెల్యే వెళ్లి మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గం పరిధిలో మొత్తం ఐదు డివిజన్లు, ఒక కార్పొరేషన్, మూడు మున్సిపాలిటీలు, ఒక మండలం ఉన్నాయని వివరించారు. ప్రధానంగా శంషాబాద్ మండలంలో 111 జీవో కారణంగా నిధుల కొరత తలెత్తుతుందన్నారు. దీంతో అభివృద్ధి మరుగున పడిందని వివరించారు. ఈ సమస్య పరిష్కారానికి నిధులు కేటాయించి అభివృద్ధికి దోహదం చూపాలని కోరారు. అంతేకాకుండా గండిపేట్ మండల పరిధిలో ప్రైవేట్ జూనియర్ కళాశాలలు అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న కారణంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీనికి పరిష్కారంగా మండల పరిధిలో ఒక జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని సీఎంకు వివరించారు. ఈ మేరకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

## నేడు భారత్ బంద్ విజయవంతం చేయాలి

### మద్దెల శ్రీనివాస్



**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 20 (అక్షరం న్యూస్)**

ఎస్సీ, ఎస్టీ లను వర్గీకరిస్తూ సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా దేశంలోని అన్ని ఎస్సీ, ఎస్టీ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు నేడు జరిగే భారత్ బంద్ ను విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఓదెల మండలంలోని విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రసాదించిన హక్కులను కాపాడుకునేందుకు దేశంలోని అన్ని ఎస్సీ ఎస్టీ సంఘాలు ఐక్యంగా కార్యాచరణ ప్రకటించిన నేపథ్యంలో జరుగుతున్న ఈ పోరాటంలో మనమందరం భాగస్వాములు కావలసిన అవసరం ఉంది. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ, మోది సర్కారు రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగమే ఎస్సీ ఎస్టీ లో వర్గీకరణ అంశం . ఎస్సీ ఎస్టీ ల తీర్పుకు వ్యతిరేకంగా మండలంలో ఉన్న ఎస్సీ ఎస్టీలు అందరు బందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## వైరా మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షు ని ఎన్నికల నోటిఫికేషన్ ..




**ఖమ్మం/ వైరా ఆగస్టు 20 (అక్షరంన్యూస్)**

వైరా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎన్నికల తేదీని ఎన్నికల అధికారి చారు గుండ్ల వెంకట లక్ష్మి నరసింహ రావు ప్రకటించారు. శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు ఆగస్టు 25వ తారీకు ఆదివారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నామినేషన్ లు స్వీకరిస్తారని రెండు గంటలకు స్క్రూట్ ని అనంతరం లీస్టు ప్రకటిస్తామని తెలిపారు. అదే రోజు మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు నామినేషన్ ఉపసహరణ ఉంటుందని అనంతరం పోటీదారుల లిస్టు ప్రకటిస్తామని ఎన్నికల అధికారి తెలిపారు.నామినేషన్ రుసుమును రూ 2000 రూపాయలుగా నిర్ణయించామని తిరిగి చెల్లించబడదని పేర్కొన్నారు సెప్టెంబర్ ఫస్ట్ తారీకున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని అదేరోజు సాయంత్రం ఐదు గంటలకు ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. ఎన్నికల అధికారుల డిక్లరేషన్ అనంతరం ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా సూరి గెలుపొందిన అభ్యర్థిని ప్రకటిస్తారని తెలిపారు. ఎన్నికలు పోటీ చేయు అభ్యర్థులు నియమ నిబంధనలో తప్పనిసరిగా పాటించాలని వైరా మండలంలో ఆర్యవైశ్య సంఘం శాశ్వత సభ్యత్వం రెండు సంవత్సరాలు పూర్తి అయి ఉండాలని గతంలో రెండు పర్యాయాలు మండల అధ్యక్షుడిగా పనిచేసిన వారు ఎన్నికల్లో పోటీ చేయటానికి అనర్హులని ఐవిఎఫ్ వామ్ సంస్థల్లో ఏ పదవి కలిగి ఉండరాదని గతంలో ఎప్పుడైనా ఐపిపిటిషన్ చేసిన వారు పోటీకే అన్హరులని నరసింహారావు స్పష్టం చేశారు. ఎన్నికల పర్యవేక్షకులుగా వనమా విశ్వేశ్వరరావు వనమా కిరణ్ కుమార్ నూకల శ్రీనివాసరావు నిర్వహిస్తారని ఎన్నికల అధికారులుగా మహంకాళి వెంకట శ్రీనివాసరావు వంగవీటి రాజశేఖర్ నిర్వహిస్తారని తెలిపారు.

## ఏసీబీ వలలో మణికొండ మున్సిపాలిటీ జలమండలి మేనేజర్ స్ఫూర్తిరెడ్డి

### – ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి రూ.30 వేలు ఇస్తుండగా పట్టివేత



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 20/ అక్షరం న్యూస్ :**

నూతన నల్ల కలెక్షన్లు కేటాయించడానికి ఓ అధికారిని లంచం అడిగింది. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. రూ.30 వేలను అదే ఆఫీసులో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది సహకారంతో తీసుకునేందుకు ప్రయత్నించింది. వివరాల ప్రకారం.. మణికొండ నెక్నాంపూర్ శ్రీ వెంకటేశ్వర కాలనీకి చెందిన బొమ్మ ఉపేంద్రనాథ్ రెడ్డి రెండు నల్లా కనెక్షన్ల విషయంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ శివరాజ్ బోర్డ్ డివిజన్ 18 మర్రిచెట్టు జంక్షన్ మణికొండ మేనేజర్ స్ఫూర్తి రెడ్డిని ఆశ్రయించాడు. దీంతో ఆమె రూ.30 వేలను లంచంగా ఇవ్వాలని, అదే ఆఫీసులో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగి నవీన్ గౌడ్ కు అందించాలని తెలిపారు. విషయంపై ఉపేంద్రనాథ్ రెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో పథకం ప్రకారం.. నవీన్ గౌడ్ ను పిలిచి రూ.30 వేలను కార్లో ఇచ్చారు డబ్బులను తీసుకున్న నవీన్ గౌడ్ మేనేజర్ స్ఫూర్తి రెడ్డికి వాట్సాప్ ద్వారా డబ్బులు అందినట్లు సమాచారం అందించాడు. దీంతో వెంటనే ఏసీబీ అధికారులు అతన్ని పట్టుకొని కేసు విచారణలో ప్రారంభించారు. విచారణలో భాగంగా అతని చేతి ముద్రలు కెమికల్ టెస్ట్ లో నిర్ధారణ అయినట్లు గుర్తించారు. ఈ మేరకు వారిని ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ దాడుల్లో ఏసీబీ డిఎస్పి శ్రీధర్ ఇన్స్పెక్టర్ లు ఆజాద్, జగన్మోహన్ రెడ్డి, ఎస్ఐ శివశంకర్ లు పాల్గొన్నారు.

## రుణమాఫీ కోసం రోడ్డెక్కిన రైతులు

### రెండు లక్షల రుణమాఫీ కోసం సవా లక్ష కొర్రీలా పార్టీలకతీతంగా ఏకమై ఆందోళన చేసిన రైతులు





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు20/ అక్షరంన్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ కోసం రైతులకు సవాలక్ష కొర్రీ లు విధిస్తుందని కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని తాడ్వాయి మండలా నికి చెందిన రైతులు మంగళవారం పెద్ద ఎ త్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి అ ధికారంలోకి వచ్చి మాట మార్చి 30 శాతం రైతులకు కూడా పూర్తి రుణమాఫీ జరగలే దని మండిపడ్డారు మండల కేంద్రానికి చెం దిన వివిధ గ్రామాల రైతులు పార్టీలకతీతం గా స్వచ్ఛందంగా ఆందోళన కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున రాస్తారోకో చేపట్టారు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన అనంతరం తాసిల్దార్ కార్యాలయా నికి వెళ్లి ప్రతి రైతుకు రెండులక్షల రుణమా ఫీ జరగాలని తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మండలాని కి చెందిన వివిధ గ్రామాల రైతులుభారీ సం ఖ్యలో పాల్గొన్నారు

## ఆంక్షలు తో రైతులను ఇబ్బందులు పెడితే పోరు తప్పదు ,దొండపాటి ..



**ఖమ్మం/వైరా ఆగస్టు 20 (అక్షరంన్యూస్)**

రుణమాఫీ ప్రక్రియలు ఆంక్షలు తో రైతులను ఇబ్బందులు పెడితే పోరు తప్పదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ ప్రభుత్వానికి తెలియ చేశారు. మంగళవారం కొనిజర్ల వ్యవసాయ శాఖ అధికారి వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు లక్షల రూపాయలు పైన ఉన్నవారు బాకీ చెల్లించాలని చెప్పడంతో పంటలకు పెట్టుబడుల సమయంలో అప్పులు తెచ్చి బాకీల చెల్లించిన వారికి రుణమాఫీ వర్తించకపోవడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాకుండా ఈ రుణమాఫీ ప్రక్రియను వేగవంతం చేయాలని వారు తెలిపారు. పంటలకు పెట్టుబడుల సమయంలో రైతులకు మేలు జరిగే విధంగా ప్రభుత్వం శ్రద్ధ చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాప గంటి సుదర్శన్, గోగులోతు శ్రీను, అడపా కృష్ణయ్య, భాస్కర్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి...

### ఆగస్టు 22న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయండి....పోస్టర్ల ఆవిష్కరణ.. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంయుక్త -మండల సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్




**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 20 (అక్షరంన్యూస్)**

కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రేపు 22న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరుగు మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మంగళవారం 22న చలో హైదరాబాద్ పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంయుక్త మండల సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు దాటిందని అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ప్రజలకు ఇచ్చిందని ప్రజలకు హామీ ఇచ్చిన ప్రకారం తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని , ఇంటి స్థలం లేని వారికి ఇంటిస్థలం ఇచ్చి గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ ప్రభుత్వ వాగ్దానం ప్రకారం పెన్షన్లు ఇవ్వాలని, జీవన భృతి ఇవ్వాలని, రైతాంగ రుణాలను పూర్తిగా రద్దుచేసి బ్యాంకర్ల కొండి లేకుండా కొత్త రుణాలు అందరికీ ఇవ్వాలని, పంటల బీమా వెంటనే అమలు చేయాలని, వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా అందించాలని, కౌలు రైతులను గుర్తించుటకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని ,ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలని, వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన రూ, 12 వేల జీవన భృతి వెంటనే అమలు చేయాలని భవన నిర్మాణ ఇతర అసంఘటిత కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలను అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించాలని, నిరుద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం ప్రకటించి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, గిరిజనులకు గిరిజన ఇతరులకు పోడు సాగుదారులందరికీ సాగు హక్కులు పట్టాలు ఇవ్వాలని, ఆటో కార్మికులకు ఏడాదికి 12,000 ఇవ్వాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పోస్టర్ల ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు చల్లా రాజు రాము దాసు అనిల్ తదితరులు పాల్గొన్నారు..

# నేడు పొంగులేటి ఉచిత కోచింగ్ క్యాంప్ ప్రారంభం..



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 20 (అక్షరంన్యూస్)**

ఖమ్మం రూరల్ : పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగ అభ్యర్థులను రానున్న పోటీపరీక్షలకు సన్నద్ధం చేసే ఉద్దేశ్యంతో రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న పొంగులేటి శీనన్న ఉచిత కోచింగ్ క్యాంప్ ను బుధవారం ఉదయం 10గంటలకు ప్రారంభిస్తున్నట్లు పొంగులేటి కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట సర్కిల్ బైపాస్ రోడ్ లో ఉన్న రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా కోచింగ్ క్యాంప్ ప్రారంభమౌతుందని ఆయన తెలియజేశారు. కోచింగ్ క్యాంపు కి పేరు నమోదు చేసుకున్న అభ్యర్థులు అందరూ సకాలంలో హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి తో పాటు.. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి , రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పాల్గొననున్నారని దయాకర్ రెడ్డి తెలిపారు.

# రాజీవ్ గాంధీ ఆలోచనా విధానం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం..

### – దివంగత ప్రధాని జయంతిలో రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 20 (అక్షరంన్యూస్)**

కూసుమంచి: దివంగత ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ నవభారత నిర్మాణానికి ఎన్నో సంస్కరణలు చేశారని, ఆయన ఆలోచనా విధానం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని.. కూసుమంచి లోని ప్రధాన రహదారి వెంట ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. 1980 తర్వాత సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశానికి పరిచయం చేసిన గొప్ప నేత అని కొనియాడారు. విదేశీ పెట్టుబడుల ఆకర్షణలో సరికొత్త పంథాను అవలంబించారని అన్నారు. అణగారిన వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేసి.. ఆదర్శ పాలన అందించారని తెలిపారు. రాజీవ్ గాంధీ కి జోహార్లు పలుకుతూ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాట తప్పుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం


### రైతుల జీవితాలతో చెలగాటం ఆడుగుతున్న కాంగ్రెస్ -పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేయాలనీ డిమాండ్



**కరీంనగర్/ చిగురుమామిడి/ ఆగస్టు 20 ( అక్షరం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతన్నల జీవితాలతో చెలగాటం ఆడుతుందని రైతన్నలు వాపోతున్నారు.వరంగల్ రైతు డిక్లరేషన్ లో రేవంత్ రెడ్డి ఏక కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక, కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పుతుందని అని మంగళవారం రోజు చిగురుమామిడి మండల కేంద్రంలో రైతులు ధర్నాకు దిగారు.ఒకవైపు రైతు రుణమాఫీ చేసాం అని ప్రభుత్వం చేతులు దులుపుకుంది. పూర్తిస్థాయిలో రుణమాఫీ కాకపోయినా కూడా కాంగ్రెస్ వాదులు,స్థానిక నాయకులు ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలకి పాలాభిషేకాలు చేయడం విడ్డూరం అని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.అనంతరం బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మరియు మండల అధ్యక్షులు మామిడి అంజయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ లో రైతు రుణమాఫీ చేస్తా అని ప్రకటన చేసి కేవలం పదిహేడు వేల కోట్లు మాత్రమే విడుదల చేయడం సరికాదని వారన్నారు. ఎస్ఎల్ బీసీ లెక్కల ప్రకారం నలభై ఆరు వేల కోట్ల అయితే వీళ్లు కేవలం పదిహేడు వేల కోట్లు పెట్టడం సరికాదని, వెంటనే నలభై అరువేల కోట్లు విడుదల చేసి రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన చేపడుతాం అని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు జంగా రమణారెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ సభ్యులు సాంబారి కొమురయ్య, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, బిఆర్ ఎస్ మండల కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి,బీసీ సెల్ అధ్యక్షులు అనుమాండ్ల సత్యనారాయణ, మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా,మండల నాయకులు దుడ్డెల లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్లు బెజ్జంకి లక్ష్మణ్, జక్కుల రవీందర్, వెంకట నర్సింహా రెడ్డి, సన్నీళ్ల వెంకటేష్, కానుగంటి భూమ్రెడ్డి, ఎంపిటిసి ల ఫోరమ్ మండల అధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం,కో ఆప్షన్ సభ్యులు మాగ్బుల్ ఫషా,అన్ని గ్రామాల అధ్యక్షులు,మీడియా ఇంచార్జి బొట్ల రవీందర్ మరియు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపన..



**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 20 (అక్షరంన్యూస్)**

భూ నిర్వాసితులకు ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్, కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఖమ్మం-దేవరపల్లి నేషనల్ హైవే దంసలాపురం భూ నిర్వాసితులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం-దేవరపల్లి నేషనల్ హైవే ప్రాజెక్టు, నగరాన్ని క్రాస్ చేసి దంసలాపురం మీదుగా వెళుతుందన్నారు. ఇందుకై దంసలాపురం వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను నేషనల్ హైవే ప్రతిపాదించి, 1.38 ఎకరాల భూసేకరణకు చర్యలు తీసుకుందని ఆయన అన్నారు. ఇందులో 14 మంది భూములు ఉన్నట్లు, వ్యవసాయ, వ్యవసాయేతర భూములు ఉన్నట్లు ఆయన అన్నారు. గతంలోను భూమి కోల్పోయిన వారికి మంచి ధర వచ్చేలా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి, సాధ్యమైనంత వరకు అన్ని విధాల భూ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలూ.. బాగా చదివి కలెక్టర్, ఎస్పీ కావాలి..



ఈరోజు కష్టపడితేనే.. భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉంటారు విద్యార్థులకు సూచించిన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి

సున్నంబట్టి ఆశ్రమ పాఠశాల, వసతి గృహం పరిశీలన ..

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 20 (అక్షరంన్యూస్)**

అశ్వారావుపేట: "పిల్లలూ.. ఇక్కడ సౌకర్యాలు ఎలా ఉన్నాయి?. మంచిగా చదువుకుంటున్నారా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? మేము ఎవరో తెలుసు కదా...? చెప్పండి. మీ సమస్యలు ఏమున్నా పరిష్కరిస్తాం. బాగా చదువుకోండి మరి" అంటూ.. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి విద్యార్థులతో అన్నారు. మంగళవారం అశ్వారావుపేట మండలం సున్నం బట్టి గ్రామంలో గల ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలను తనిఖీ చేశారు. ప్రాంగణమంతా కలియతిరిగి, వంటగది, విద్యార్థుల గదులు పరిశీలించారు. అనంతరం పిల్లలతో కాసేపు మాట్లాడారు. ఆ వివరాలు ఇలా. లిమీ కలెక్టర్, ఎస్పీ సార్ మాదిరి ఉన్నతంగా నిలవాలి. మీకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదివి మీ కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ మాదిరిగా మంచి ఉన్నత స్థానాల్లో ఉండాలని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి సూచించారు. అక్కడున్న ఓ బాలుడు తన పేరు మహేష్ అని చెప్పగా.. నువ్వు పెద్దయ్యాక హీరో మహేష్ బాబు లాగా అవుతావా మరి అని అడగడంతో అక్కడున్న వారంతా నవ్వారు. మేమెవరమో తెలుసు కదా..అరేయ్ పిల్లలూ.. నేను తెలుసు కదా అని పిల్లలను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రశ్నించారు. దీంతో చాలామంది వో.. తెలుసంటూ తలలూపారు. ఆ తర్వాత మంత్రి పొంగులేటి ఎంపీ రఘురాంరెడ్డిని, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబును ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను, కలెక్టర్, ఎస్పీలను పిల్లలకు పరిచయం చేశారు.లిఅ గుగ్గిళ్ళు సరిపోతున్నాయా..?లికాసేపు పిల్లలతో సరదా సంభాషణ ఈ హాస్టల్లో 110 మంది పిల్లలు ఉంటే ఆ చిన్న గిన్నెలో గుగ్గిళ్ళు ఉడక పెడుతున్నారు.. అవి సరిపోతాయా రా మీకు..? అంటూ మంత్రి పొంగులేటి ప్రశ్నించడంతో అక్కడున్న పిల్లలు.. పెద్దలు సరదాగా నవ్వుకున్నారు. చికెన్ ఎప్పుడు పెడుతున్నారు.. భోజనం బాగుంటుందా.. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా.. అంటూ మంత్రి, ఎంపీ ప్రశ్నించారు. మాకు బెడ్ షీట్లు, బంగాళదుంప కూర కావాలి..తమకు బెడ్ షీట్లు, పరుపులు లేవని.. అందరికీ పూర్తిస్థాయిలో అందలేదని విద్యార్థులు మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ఎదుట వాపోయారు. దీనికి మంత్రి, ఎంపీ స్పందిస్తూ తప్పకుండా ఈ సమస్యలు పరిష్కరిస్తామని.. మీరు బాగా చదువుకోవాలి అని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు

### -ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మహిళ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చేర్ల పద్మ





**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఆగస్టు 20 (అక్షరం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల పట్టణంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాముని వనిత ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు చేర్ల పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్ల పద్మ మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధానమంత్రి భారతరత్న రాజీవ్ గాంధీ బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాల ఆదుకున్నాడని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన మహానుభావుడని ఐటీ రంగాన్ని పునాది వేసిన మహనీయుడు నిరుపేదల పక్షాన నిలబడిన ఆదర్శమూర్తివని ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన వ్యక్తి మన రాజీవ్ గాంధీ అని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాముని వనిత తో పాటు జిల్లా వైస్ ప్రెసిడెంట్ సానియా, బ్లాక్ ప్రెసిడెంట్ రమాదేవి, మండల అధ్యక్షురాలు హారిక రెడ్డి, లత, రాజ్యలక్ష్మి , అరుణ, సుధా, సరిత, రోజా మరియు వార్డ్ అధ్యక్షురాలు గ్రామ శాఖ అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## బీజేవైఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యునిగా పోలోజు సంతోష్



**కరీంనగర్/ చిగురుమామిడి /ఆగస్టు 20 (అక్షరం న్యూస్)**

చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పోలోజు సంతోష్ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ మంగళవారం విడుదల చేసిన రాష్ట్ర కమిటీ లో నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కి , బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు తనపై నమ్మకంతో ఇచ్చిన పదవి బాధ్యతను నిర్వహిస్తానని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని యువకుల సమస్యలపై పోరాడుతానని పోలోజు సంతోష్ తెలియజేశారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు...



**మెదక్, బ్యూరో, నర్సాపూర్, ఆగస్ట్,20( అక్షరం న్యూస్ ):**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి లు శ్రీనివాస్ గుప్తా శేషా సాయి రెడ్డి నర్సాపూర్ మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ లలిత నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ మేఘమాల నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్ నర్సాపూర్ మండల అధ్యక్షుడు మల్లేష్ వివిధ మండలాల అధ్యక్షులు శ్రీనివాసరావు వెంకట్రాంరెడ్డి జిల్లా మైనార్టీ నాయకులు హబీబ్ ఖాన్ మండల్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ అజ్మత్ నర్సాపూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ మందీప్ అశోక్ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహసీల్దార్ అవార్డు తీసుకున్న ముజీభోద్దీన్‌కు సన్మానం



**మద్నూర్ /ఆగస్టు 20 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ తహసీల్దార్ గా అవార్డు పొందిన ముజీభోద్దీన్ కు మండల వాసులు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయనకు సన్మానాలు చేశారు. మంగళవారం రోజున ఖరాగ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామజిక సేవకుడు మాధవ్ పాటిల్ మద్నూర్ తహసీల్దార్ ముజీభోద్దీన్ కు శాలువా, పుష్పగుచ్చం, మిఠాయిలు తినపించి సన్మానం చేశారు. మాధవ్ పటేల్ మాట్లాడుతూ 15 ఆగస్టు నాడు జిల్లా కలెక్టర్ ద్వారా మండల వాసులకు తహసీల్ కార్యాలయం ద్వారా ప్రజలకు సేవాలు అందిస్తున్న సందర్భంగా ఉత్తమ తహసీల్దార్ గా ముజీభోద్దీన్ కు అవార్డు తో సన్మానం చేసిన విషయం పాఠకులకు తెలిసిన విషయం. తహసీల్దార్ తో పాటు కార్యాలంలో ఆర్. ఐ. శంకర్ కు శాలువా తో సన్మానం చేసి విధుల పట్ల శ్రద్ధ, పేద ప్రజలకు దగ్గరగా ఉండి తహసీల్ ద్వారా సేవాలు అందిస్తున్న విషయాన్నీ వారి యొక్క కార్యాచరణకు అభినందించడం జరిగింది.

## అశ్వారావుపేట నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి విస్తృత పర్యటన..

### పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు ...రూ.11 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..





**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 20 (అక్షరంన్యూస్)**

అశ్వారావుపేట: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మంగళవారం అశ్వారావుపేట నియోజకవర్గం లో ముమ్మరంగా పర్యటించారు. తొలుత ములకలపల్లి మండలం మంగపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ఎంపీ రఘురాంరెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబుతో కలిసి ప్రారంభించారు. తమ ప్రభుత్వం పేదల ఆరోగ్య%శీ% కోసం.. అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సీజనల్ వ్యాధుల కాలం కావడంతో.. వైద్యులు మరింత అప్రమత్తంగా ఉండీ ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. అనంతరం వినాయకపురం, నారాయణపురం గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాలను ప్రారంభించారు. లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...అశ్వారావుపేట నియోజకవర్గానికి సంబంధించి 50 మందికి రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయగా.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. అశ్వారావుపేటలోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ లో.. అధికారులతో సమీక్ష సమావేశం అనంతరం ఈ చెక్కుల పంపిణీ నిర్వహించారు. మొత్తం 50 మంది లబ్ధిదారులకు రూ. 11, 14000 మేరకు లబ్ధి చేకూరిందని తెలిపారు. పేదలందరికీ తమ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

## ఇది పేదోడి ప్రభుత్వం.. ప్రజా సంక్షేమమే మా లక్ష్యం..

### అశ్వారావుపేటలో అధికారులతో సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి...





**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 20 (అక్షరంన్యూస్)**

అశ్వారావుపేట: పట్టణంలోని శ్రీ శ్రీ కల్యాణ మండపంలో అన్ని శాఖల అధికారులతో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం రాత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి మాట్లాడారు. మంత్రి పొంగులేటి ప్రసంగం ఇలా.. తెలంగాణా రాష్ట్రాన్ని గత పది సంవత్సరాలు పాలించిన పెద్దోళ్ళు అవాకులు చవాకులు పేలుతున్నారు. కావాలని రైతులను రెచ్చగొట్టే ప్రక్రియలు చేస్తున్నారు. ఏ ఒక్క రైతూ.. అభద్రత భావనకు లోనవ్వొద్దుప్పటికే వేల కోట్ల రైతు రుణమాఫీ చేశా%శీ.%అర్హులైన వారికి ఇంకా ఎన్ని వేల కోట్ల రుణమాఫీ అయినా ఈ ప్రభుత్వం చేయడానికి సిద్ధంగా ఉంది.ఇది పేదోడి ప్రభుత్వం. ఇందిరమ్మ రాజ్యం. ఇచ్చిన మాట ప్రకారం ప్రజల సంక్షేమం నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తుంది. రైతులను రెచ్చగొట్టే పనులు చేస్తే సహించేదే లేదు. కనీసం ప్రతి పక్ష హెూదాని కూడా దక్కించుకోలేని స్థితిలో ఆ పార్టీ ఉంది.అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాల్లో ఇళ్ళ పై వెళ్ళిన హైటెన్షన్ వైర్లను ఎటువంటి ఎస్టిమోషన్స్ ప్రజల పై వేయకండా డిపార్ట్మెంట్ నుండే క్లియర్ చేయాల్సిందిగా విద్యుత్ శాఖ కు ఆదేశాలు జారీ చేసిన మంత్రి పొంగులేటి. విద్య, వైద్యానికి సంబంధించిన విషయంలో ఏ ఒక్కరూ.. నిర్లక్ష్యం గా వ్యవహరించినా సహించేది లేదు.హెడ్ క్వార్టర్స్ లోనే అందరు డాక్టర్లు ఉండాల్సిందే. ఎవరినీ ఉపేక్షించేది లేదు.

## బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేయాలి...

### రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలి...

### గార్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్...






**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు20/అక్షరం న్యూస్...**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ గార్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది విధులను పరిశీలించారు. మొదటగా స్టేషన్ పరిసరాలను పూర్తిగా పరిశీలించి సిబ్బంది పరిశుభ్రతపై మరింత శ్రద్దను వహించాలని సూచించారు.వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలు, ఇతర ప్రాపర్టీ ని వీలైనంత త్వరగా తోలగించి పోలీస్ స్టేషన్ ఆవరణ, పరిసరాలను ఆహ్లోద్దకరంగా మార్చాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ ను, స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసుల వివరాలను, సిబ్బంది విధుల వివరాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరు 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించాలని సూచించారు. స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ న్యాయం చేకూర్చే విధంగా విధులను నిర్వర్తించాలని సూచించారు. రికార్డులను కేసులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎటువంటి పెండెన్సీ లేకుండా చూసుకోవాలని సూచించారు. స్టేషన్ సిబ్బంది డయల్ 100 పై ప్రత్యేక దృష్టి సారిస్తూ సంఘటన స్థలాలకు వీలైనంత త్వరగా చేరుకుని సమస్యను పరిష్కరించాలని అన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బారిన పడకుండా గ్రామాలను సందర్శిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ పై ప్రత్యేక దృష్టిసారిస్తూ బాధితుల నష్ట పరిహారాన్ని త్వరగా వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు గురించి అడిగి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, గార్ల బయ్యారం సీఐ రవి కుమార్,డిసిఆర్బి సీఐ సత్యనారాయణ,ఎస్ఐ జీనత్ కుమార్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు బ్యారీగేట్ల ఏర్పాటు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### డిసిపీ రాజమహేంద్ర నాయక్




**కొడకండ్ల,ఆగస్ట్20(అక్షరం న్యూస్):**
ముందస్తు భారీ వర్షాల నేపథ్యంలో డిసిపీ రాజమహేంద్ర నాయక్ మరియు ఏసిపి వర్ధన్నపేట నర్సయ్య, ఏఎస్సై రమేష్ కొడకండ్ల మండలం రామవరం గ్రామం చెరువును సందర్శించి జాగ్రత్త నిమిత్తం ముందస్తు బ్యారిగేట్సు ఏర్పాటు చేశారు.అనంతరం డిసిపీ రాజ మహేంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చూసుకోవాలని పోలీసు సిబ్బందికి తగు సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెత్తందారులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి..

## అన్నారుగూడెంలో చాకలి ఐలమ్మ విగ్రహం

## ఎదుట రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన..



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 20 (అక్షరంన్యూస్)**
నిజాంబాద్ జిల్లా జక్రాన్ పల్లి గ్రామంలో పెత్తందారులు రజకులను సాంఘిక బహిష్కరణ చేసిన నేపథ్యంలో పెత్తందారులను అరెస్టు చేయాలని కఠినంగా శిక్షించాలని కోరుతూ తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముచ్చింతల నరసింహారావు ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముచింతల మాట్లాడుతూ ఈనాటి కూడా రజకులపై రోజురోజుకీ దౌర్జన్యాలు దాడులు పెరిగిపోతున్నాయని ప్రభుత్వం వెంటనే స్పందించి రజకులకు రక్షణ కల్పించాలని కోరారు. అదేవిధంగా రజకులకు విద్య ఉపాధి అవకాశాలలో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థల్లో రజక వృత్తికి సంబంధించిన కాంట్రాక్టు పనులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు కలెక్టర్ జక్రంపల్లి గ్రామం సందర్శించి ప్రజలకు న్యాయం చేయాలని పెత్తందాలను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం గ్రామ సంఘం అధ్యక్షులు తాళ్లూరి బుల్లి రాములు, గ్రామ కార్యదర్శి తాళ్లూరి నరసింహ రావు, సంఘం పెద్దలు తాళ్లూరి రాములు, ముచ్చింతల చెన్నయ్య, ముచ్చింతల ఎల్లారావు, కొమర రాజు రాములు, తాళ్లూరి పున్నారావు, తాళ్లూరి చిన్నారావు, తాళ్లూరి నాగేశ్వరరావు, ముచ్చింతల అప్పయ్య, తాళ్లూరి సాంబ, చింతకాయల రాములు, తాళ్లూరి శీను, ముచ్చింతల కోటమ్మ, తాళ్లూరి గోపయ్య, పాల్గొన్నారు.

# కుర్నవల్లి లో రైతు సంఘం ఆధ్వర్యంలో

# షరతులు లేని రుణమాఫీ చేయాలని ధర్నా..




**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 20 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం, కుర్నవల్లిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఎన్నికల వాగ్దానాన్ని ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ ఎటువంటి షరతులు లేకుండా కల్పించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో కుర్నవల్లి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, సహకార సంఘం ముందు ధర్నా నిర్వహించారు .ఈ ధర్నాలో జిల్లా రైతు సంఘ నాయకులు సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రూపాయలు వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డు పాత బకాయిల పేరుతో తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని నమ్మే ఓట్లు వేసి గెలిపించిన తర్వాత రైతులను నట్టేట ముంచే ప్రయత్నం చేస్తుందని అనేక సంవత్సరాలుగా నష్టాలతో ఉన్న రైతులకు రుణమాఫీ రైతులను ఉపయోగపడుతుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో కానీ రుణమాఫీ ఈ ప్రభుత్వంలో అవుతుందని ఆశించిన రైతుకు చివరికి ఈ ప్రభుత్వం కూడా అనేక నిబంధనల పేరుతో మోసగించే ప్రయత్నం చేస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని లేనిచో రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులందరణ కలుపుకొని రుణమాఫీ వచ్చేంతవరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐలూరి రామిరెడ్డి, కట్టా దర్గయ్య, పామర్తి సత్యం, ఐలూరి వెంకటనారాయణ రెడ్డి, ఐలూరి కృష్ణారెడ్డి, దూల జనార్ధన్, ఐలూరి వెంకట శేషరెడ్డి, ఐలూరి ఆనంద రెడ్డి, ఐలూరి శ్రీనివాసరెడ్డి, సేకం రెడ్డి, అప్ప రెడ్డి, షేక్ మౌలా సాహెబ్, గుర్రాల గోపాలకృష్ణారెడ్డి, ఐలూరి గోవర్ధన్ రెడ్డి, ఐలూరి శివారెడ్డి, సేలం రామకృష్ణారెడ్డి, పోతురాజు వెంకటయ్య, ఐలూరి సత్యనారాయణరెడ్డి, ఎక్కిరాల పుల్లయ్య, ఐలూరి వెంకటరామిరెడ్డి, ఐలూరు వెంకట కోటారెడ్డి, భక్తుల కోటేశ్వరావు, భక్తుల భాస్కరరావు, సేలం వెంకటేశ్వర రెడ్డి, ఐలూరి అనంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలోకి చేరిన వర్షపునీరు

## తీవ్ర ఇబ్బందులు పడ్డ విద్యార్థులు



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 20(అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం విశ్వనాథ కాలనీ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవనంలోకి వర్షపునీరు చేరింది. సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి పాఠశాల భవనంలోని వరండా, తరగతి గదుల్లోకి డ్రైనేజీ నీటితో పాటు వర్షపు నీరు నిలిచిపోయింది. కాగా మంగళవారం ఉదయం పాఠశాలకు చేరుకున్న విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు.దీంతో తరగతులు నిర్వహించడం ఇబ్బందికరంగా మారింది. పాఠశాల హెచ్ఎం జ్యోతి వర్షపు నీటిని తోడించి, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. పాఠశాల భవనం సైతం శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు నిత్యం అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా విద్యాధికారులు స్పందించి పాఠశాల అభివృద్ధి కి నిధులు కేటాయించి మరమ్మత్తులు చేపట్టాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటిని సకాలంలో పూర్తిచేయాలి...

**3 నెలలో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల క్షేత్ర పరిశీలన పూర్తి చేయాలి..రాబోయే 5 రోజుల పాటు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..**
**పెండింగ్ ధరణి దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి చేయాలి..నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై వర్క్ షాప్ నిర్వహణ..**
**ఎల్ .ఆర్.ఎస్, భారీ వర్షాలు, ధరణి , ఆర్ఓఆర్ చట్టం పై.... జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన...**
**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 20 (అక్షరంన్యూస్)**
ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటిని కట్టుదిట్టంగా సకాలంలో పూర్తి చేయాలని, జిల్లాలో అవసరమైతే అదనపు సిబ్బందిని తాత్కాలికంగా నియమించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి, హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సిఎస్ శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఎల్.ఆర్.ఎస్., భారీ వర్షాలు, ధరణి , ఆర్ఓఆర్ చట్టం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని, అవసరమైతే జిల్లాలో అదనపు సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించాలని మంత్రి సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులలో అవసరమైన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలను సేకరించాలని, జిల్లాలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి వారు వివరాలు సేకరించి యాప్ లో నమోదు చేసేలా చూడాలని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో బృందాలు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ 3 నెలలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడవద్దని అధికారులకు సూచించారు. రాబోయే ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, నీటి వనరుల నిర్వహణ సమర్థవంతంగా ఉండాలని అన్నారు. ధరణి పోర్టల్ లో పెండింగ్ ఉన్న దరఖాస్తుల స్క్రూటిని పూర్తి చేసి పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులకు సదురు కారణాలు తెలియజేయాలని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు ప్రతిపాదించిందని, దీని పై జిల్లాలలో ఆగస్టు 23, 24 తేదీలలో వర్క్ షాప్ లు నిర్వహించి, ముసాయిదా బిల్లులో చేయాల్సిన మార్పులు, మెరుగైన సూచనలు ఏవైనా ఉంటే ఫీడ్ బ్యాక్ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శికి అందజేయాలని మంత్రి సూచించారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 20 అక్షరం న్యూస్**
స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80 వ జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు స్థానిక జెండా చౌరస్తా వద్ద పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మరియు కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ మస్రత్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న కాలంలో ముఖ్యంగా యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన ఘనత ఆయనకే దక్కిందని అంతేకాకుండా మనదేశంలో మొట్టమొదటిగా ఐటీ రంగాన్ని తీసుకు వచ్చి యువతకు ఉపాధి కల్పించిన గొప్ప మహనీయుడని భారతదేశంలో ఇందిరాగాంధీ స్ఫూర్తితో పేద బడుగు బలహీన వర్గాలకు ఉపాధి కల్పనలో ముందున్నారని తెలిపారు ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ఇప్పుడు రాహుల్ గాంధీ కూడా ఆయన ఆశయ సాధనలను ముందుకు తీసుకుపోతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు జూడో యాత్రను ప్రారంభించి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి కొరకై ఎంతో కృషి చేశారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్ ఏరుకుల రమేష్ అశ్రప్ తాడూరి పుష్పకళా శ్రీమాన్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఈర్లస్వరూప కొలిపాక శోభబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ మాజీ మార్కెట్ చైర్మన్ జడల సురేందర్ కాంగ్రెస్ నాయకులు రంగాపూర్ మాజీ సర్పంచ్ మహేందర్ వేముల రాజు నాంసాని శ్రీనివాస్ తూముల మహేష్ నదీమ్ కాజా హకీమ్ సతీష్ దేవరకొండ రాజు తూముల శ్రీనివాస్ లక్ష్మణ్ అస్గర్ వీరేశం తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ కి నివాళులర్పించిన

# డాక్టర్ లోకేష్ యాదవ్..



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 20 (అక్షరంన్యూస్)**
హైదరాబాదులోని గాంధీభవన్ లో ఐటి రంగానికి పునాదులు వేసిన మహానీయుడు, దేశాన్ని అనేక రంగాలలో అభివృద్ధి చేసిన ధ్రువతార మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని టీపీసీసీ అధికార ప్రతినిధి తెలంగాణ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గంగదేవుల లోకేష్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం రాజీవ్ గాంధీ 80 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి యువతకు పెద్దపేట వేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలు సిద్ధాంతాలు సాధన కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీని అభివృద్ధిలో ఉంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా చేసిన నాయకులు కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యను పాల్గొన్నారు.

# వసతి గృహ సంక్షేమ అధికారులు జాబ్ చార్ట్ ప్రకారం తమ విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి...

### అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్





**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 20 (అక్షరంన్యూస్)**
వసతి గృహ సంక్షేమ అధికారులు జాబ్ చార్ట్ ప్రకారం తమ విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ సంక్షేమ శాఖల వసతి గృహాల సంక్షేమ అధికారులతో వసతి గృహాలనిర్వహణపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వసతి గృహాల్లో వసతి పొందుతున్న విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత సంక్షేమ అధికారులపై ఉందని అన్నారు. విద్యార్థుల బాగోగులు చూస్తూ, వారిని జాగ్రత్తగా, తమ పిల్లల్లా చూసుకోవాలన్నారు. సంక్షేమ అధికారులు ప్రధాన కార్యస్థానంలో ఉండాలన్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సూచించిన సమయంలో తప్పక వసతి గృహంలో ఉండాలన్నారు. విద్యార్థుల రోజువారి హాజరును పర్యవేక్షణ చేయాలన్నారు. వసతి గృహాల్లో కనీస మౌళిక వసతులు, పరిశుభ్రత నిర్వహణ చేయాలన్నారు. వసతి గృహ సంబంధ రిజిష్టర్లు నిర్వహించాలని, సంక్షేమ అధికారి, సిబ్బంది, విద్యార్థులకు సంబంధించి కదలికల రిజిష్టర్ నిర్వహించాలని అన్నారు. విద్యార్థుల చదువుపై దృష్టి పెట్టాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఆరోగ్యరీత్యా జాగ్రత్తలు తీసుకోవాలని, మెడికల్ చెకప్ లు చేయించాలని ఆయన తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం చేపట్టి, వారి పిల్లల పురోగతిని వివరించాలన్నారు. పాఠ్యతర కార్యకలాపాలు చేపట్టి, అన్ని విధాలా చురుకుగా తయారయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు వసతి గృహాల ఆకస్మిక తనిఖీలు చేపడతారని, లోపాలుంటే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.ఏ. మహమూది, వివిధ సంక్షేమ శాఖల సహాయ సంక్షేమ అధికారులు, వసతి గృహాల సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# చలో ఆగస్టు 22న హైదరాబాదును జయప్రదం చేయండి...

### – సిపిఐ ఎంఎల్ మాస్ లైన్

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 20 (అక్షరంన్యూస్)**
ఏనుకూరు మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సమావేశంలో ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కే లాల్మియా మాట్లాడుతూ కెసిఆర్ నిరంకుశ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు పూర్తయిన ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానాలు ప్రధానంగా ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ దశల వారి ఆందోళన పిలుపులో భాగంగా ఆగస్టు 1న మండల తాసిల్దార్ ధర్నాలు ఆగస్టు 8న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నాలను విజయవంతం చేసుకుని ఆగస్టు 22న సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ఇందిరా పార్క్ వరకు జరిగే భారీ ర్యాలీని ధర్నాను జయప్రదం చేయాలని ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లు గోపులు బాబు లక్ష్మీనారాయణ పుల్లయ్య రాము తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది చెరువుల్లోకి చేప పిల్లలు చేరేనా?



## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి..

### జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు..



**ఖమ్మం/ వైరా ఆగస్టు 20 (అక్షరంన్యూస్)**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తద్వారా విద్యార్థిని విద్యార్థులను భావి భారత పౌరులుగా తయారవుతారని, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. వైరా, సిపిఎస్ (గుట్ట బడి) పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచారి అధ్యక్షతన క్లబ్ ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు పాలేటి హరి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, వ్రాసుకోవడానికి అవసరమైన రాత సామగ్రి విద్యార్థిని విద్యార్థులకు అందజేస్తూ ఆయన మాట్లాడినారు. క్లబ్ ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని ప్రతి విషయాన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులు అడిగి తెలుసుకొని అన్నింటిలో ముందుండే విధంగా కష్టపడి చదవాలని కోరినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచారి మాట్లాడుతూ గతంలో పలు సందర్భాల్లో లయన్స్ క్లబ్ వైరా వారు వివిధ రకాలుగా ఈ పాఠశాలకు ఎంతో ఆప్యాయతతో, ప్రేమతో సేవలందిస్తున్నారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు కొల్ల రాంబాబు, కోశాధికారి మరికొంటి రాంగోపాల్ మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, సహాయ కోశాధికారి కట్ల సురేష్, నాగేశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, గృహలక్ష్మి, సునీత, పుష్ప, సైదా విద్యార్థులు పాల్గొన్నారు.

**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 20(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలో ఉన్న 11 మత్స్య సహకార సంఘం సొసైటీలకు ఇప్పటివరకు ప్రభుత్వం ఉచిత చాప పిల్లలు రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ఈ నేపథ్యంలో పలువురు మత్స్యశాఖ అధ్యక్షులు మత్స్యశాఖ అధికారులను ఎన్నిసార్లు ప్రశ్నించిన సమాధానం రావడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వర్షాలు సమృద్ధిగా పడి చెరువులు నిండుకుండలా చేరడంతో మత్స్యకార కుటుంబాలు సంతోషం వెల్లువెత్తడం విశేషం ఈ నేపథ్యంలో ప్రభుత్వం మత్స్య సహకార సంఘాలకు ఉచిత చాప పిల్లలకు సరఫరా చేస్తుందని కళ్ళు కాయలు కాసేలా చూస్తున్నారు ఇంతవరకు ప్రభుత్వం నుండి గాని మత్స్య సహకార సంఘాల నుండి గాని ఎలాంటి సమాచారం లేకపోవడం సోషనీయమని అదే విధంగా చేప పిల్లలు సరియైన సమయంలోనే చెరువులో పోస్తే అవి సరి అయినటువంటి దిగుబడి వస్తుందని ఏదో విధంగా ప్రభుత్వం అందించినప్పుడు పోస్తే మాత్రం మత్స్యశాఖ కుటుంబాలకు నష్టం వాటిలే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా నాణ్యమైన చేప పిల్లలను పోసే విధంగా చర్యలు తీసుకోవాలని అంటున్నారు ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం 2016-17 నుంచి 2023-24 వరకు చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో 550 కోట్ల చేప, రొయ్య పి ల్లలను విడుదల చేసింది. ఇందుకోసం సుమారు రూ. 523 కోట్లు ఖర్చు చేసింది. ఈ ఏడాది చేప పిల్లల పంపిణీపై మత్స్యశాఖ నిర్వహించే టెండరు ప్రక్రియ మొదలుపెట్టిన దానికోసం ఎవ్వరు ముందుకు రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది గత బకాయిలు చెల్లించడం లేదని కొంతమంది టెండర్ పొయ్యడం కోసం కాంట్రాక్టర్ రావడం లేదని విమర్శలు ఉన్నాయి చేప పిల్లల పంపిణీ పథకం అమలుపై నీలినీడలు కమ్ము కున్నాయి. ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం ద్వారా రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మత్స్యకార కుటుంబాలు ఉపాధిని పొందుతున్నాయి.

రాష్ట్రంలో సుమారు 6వేల మత్స్యకార సొసైటీలు ఉన్నాయి. ఇందులో అధికారికంగా 3.75 లక్షల మంది సభ్యులు ఉన్నారు. వీరంతా ఉచిత చేపపి ల్లల పంపిణీ పథకం ద్వారా గణనీయంగా లబ్ది పొందుతూ ఆర్థికంగా ఎదు గుతున్న పరిస్థితులు ఉన్నాయి. చేపల పంపిణీ పథకంతో రాష్ట్రంలో సమృద్ధిగా చేపలు ఉత్పత్తి అవుతు . 2016-1755 రాష్ట్రంలో కేవలం 2 లక్షల టన్నుల చేపలు మాత్రమే ఉత్పత్తి అయ్యేవి. ఈ పథకం అమలులోకి వచ్చాక మత్స్య సంపద ఉత్పత్తి ఏటా 4.38 లక్షల టన్నులకు పెరిగింది. దీంతోపాటు రాష్ట్రంలో ఎక్కడపడితే అక్కడ పుష్కలంగా చేపలు లభించే పరిస్థితులు నెలకొన్నాయి. అదే సమయంలో మంచినీటి చేపలకు అధిక డిమాండ్ ఉండడంతో తెలంగాణ నుంచి మంచినీటి చేపలు ఢిల్లీ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వెంటనే ఉచిత చేప పిల్లల పంపిణీ కోసం టెండర్లు పిలవాలని మత్స్యకారులు ఆ శాఖ ఉన్నతాధికారులను మత్స్య సహకార సంఘం నాయకులు కోరుతున్నారు.

## భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

### ఉపకులాలు వద్దు కలిసి ఉంటేనే ముద్దు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 20/అక్షరం న్యూస్:** సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ జాతీయ మాల మహానాడు పిలుపుమేరకు ఎల్లారెడ్డిలో ఆగస్టు 21న వర్గీకరణ వ్యతిరే క పోరాట సమితి ఆధ్వర్యంలో భారత్ బం ద్ విజయవంతం చేయాలనిపిలుపునిచ్చా రు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎ స్సీ ఎస్టీ ఉపకులాలు వద్దు కలిసి ఉంటేనే ముద్దు అని కలిసి ఉంటేనే డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసు కుపోగలుగుతామని అన్నారు బిజెపి బ హుజన వర్గాలకు రాజ్యాధికారం రాకుండా చేసేందుకే డ్రామాలాడుతుందని అన్నారు మాలలు మాల ఉపకులాలు అధిక సంఖ్య లో పాల్గొని భారత్ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కృష్ణ సాయిలు గంగాధర్ వెంకట్ ప్రభు రవి తదితరులుపాల్గొన్నారు.

## తార్కాన్ పేట్ లో వంజరి ఆంజనేయులు ఇంట్లో చోరీ...

**మెదక్, బ్యూరో, హత్నూర, ఆగస్ట్, 20( అక్షరం న్యూస్ ):**



సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని తార్కాన్ పెట్ గ్రామంలో వంజరి ఆంజనేయులు ఇంట్లో చోరీ వంజరి ఆంజనేయులు మాట్లాడుతూ సాయంత్రం తాళం వేసి రాఖీ కట్టడానికి మా అత్త మా గ్రామం అచ్చంపేట కు వెళ్లాను తిరిగి ప్రొద్దున ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉంది ఇంట్లో వెళ్లగా 15 తులాల బంగారం 20 తులాల వెండి పట్టగొలుసులు 80000 వెయ్యిల రూపాయలు నగదు పోయినాయి తెలిపారు. ఘటన స్థలాన్ని క్లూస్ టీం బృందం తో పాటు జిన్నారం సీఐ హత్నూర ఎస్ఐ పరిశీలించారు నమూనాలు సేకరించారు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## దమ్మపేట మండలంలో భారీగా గంజాయి పట్టివేత

### వివరాలు తెలిపిన జిల్లాఎస్పీ రోహిత్ రాజ్ ...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ ఆగస్టు 20 / అక్షరం న్యూస్.**

దమ్మపేట మండల పరిధిలోని అచ్చుతాపురం స్టేజి వద్ద పక్కా సమాచారంతో అసరా పేట సిఐ, దమ్మపేట ఎస్సై కిషోర్ కుమార్ రెడ్డి మరియు స్టేషన్ సిబ్బందితో మెరుపు దాడి నిర్వహించి సుమారు కోటి 80 లక్షల విలువచేసే 508 కేజీల భారీ గంజాయి, మరియు ఆరుగురు నేరస్తులను అరెస్ట్ చేశారు. ఈ విషయం గురించి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ స్థానిక పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలియజేశారు. నేరానికి పాల్పడినటువంటి వారిని ఆరుగురిని అదుపులోకి తీసుకుందామని మరో ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నారని త్వరలో వారిని కూడా పట్టుకుంటామని ఎస్పీ తెలియజేశారు. ఇంతటి భారీ ఆపరేషన్లో పాల్గొన్న సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు పంపిణీకి కృషి చేస్తా

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం.



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 20 అక్షరం న్యూస్**

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు పంపిణీకి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హామీ ఇచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో జర్నలిస్టులు మంగళవారం ఎమ్మెల్యే విజయ రమణారావుకు పెద్దపల్లిలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ స్థలం గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల మంజూరుకు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోని జర్నలిస్టు సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

**ఎమ్మెల్యేకు జర్నలిస్టుల వినతి.**

ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతకింది చంద్రమొగిలి, నారాయణదాస్ అశోక్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలని, ఇండ్ల నిర్మాణాలకు రూ. 15 లక్షలు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ 10 గుంటలు ప్రభుత్వ స్థలం కేటాయించాలని, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు వెంటనే జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలోని అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో రూ. 10లక్షల వరకు చెల్లుబాటు అయ్యేలా హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రాష్ట్రమంతా ఆర్టీసి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఎర్రోజు వేణుగోపాల్, గుడ్ల శ్రీనివాస్, లైసెట్టి రాజు, ప్రవీణ్ రెడ్డి, బెజ్జంకి నరేష్, గౌస్ పాషా, పులిపాక రామకృష్ణ, ఆరెల్లి మల్లేష్, రాజ శేఖర్, వీరమల్ల విద్యాసాగర్, సతీష్ రెడ్డి, శివ చారి, ఆకుల రమేష్, బోనాల నాగ రాజు, చేగొండ రవి కుమార్, పంది కుమార్, కలవెన రాజేందర్, కృష్ణమూర్తి, నాగిశెట్టి శ్రీనివాస్, సాబీర్ పాషా, ఇబ్రహీం, తిరుపతి, అడిచెర్ల రమేష్, నగునూరి శ్రీనివాస్, పూరేళ్ళ శ్రావణ్, కొలిపాక కృష్ణ, జాపతి సంజీవ్, సాదిక్, మాజిద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.





## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 20/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి డివిజన్ నాగిరెడ్డి పేట మండలంలోని బంజార తాండ గ్రామానికి చెందిన దేవగత్ పీర్ సింగ్ 39సోమవా రంచెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి చేప లుపట్టె క్రమంలో చేపలవల కాళ్లకు చేతుల కు చుట్టుకోవడంతో ప్రమాదవశాత్తునీట మునిగి మృతి చెందినట్టు స్థానిక ఎస్సై మ ల్లారెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బంజార తాండ గ్రామానికి చెందిన దేవగత్ పీర్ సింగ్ సొమవారం రాత్రిచేపలు పట్టేందుకు తాండూర్ గ్రామ శివారులోని నాగనాయి చెరువుకువెళ్లి తిరిగి మంగళ వారం ఉదయంవరకుఇంటికి రాకపోవడం తో కుటుంబసభ్యులు అతని కోసం గాలిం చారు. చెరువు వద్ద అతని బైక్ ఉండటంతో చెరువులో గాలించగా మృతదేహం లభ్య మైంది. మృతునికి భార్య ఇద్దరు కుమారు లున్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

# జొమాటోలో పెద్ద ఆర్డర్లకు ప్రత్యేక ఫ్లీట్

దిల్లీ: ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో మరో కొత్త తరహా సేవలకు శ్రీకారం చుట్టింది. పార్టీలు, చిన్నచిన్న ఈవెంట్లకు ఫుడ్ డెలివరీ చేసేందుకు ప్రత్యేక ఫ్లీట్‌ను ప్రారంభించింది. ఇకపై ఎలక్ట్రిక్ వాహనాల్లో ఈ ఆర్డర్‌ను డెలివరీ చేయనుంది. ఈమేరకు కంపెనీ సీఈఓ దీపిందర్ గోయెల్ కొత్త సేవల వివరాలను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దేశంలోనే తొలిసారిగా లార్జ్ ఆర్డర్ ఫ్లీట్‌ను ప్రారంభించినట్లు దీపిందర్ గోయల్ తెలిపారు. 50 మంది వరకు స్నేహితులు/ కుటుంబసభ్యులతో నిర్వహించుకునే పార్టీలు/ ఈవెంట్లకు ఈ ఫ్లీట్ ద్వారా ఫుడ్ డెలివరీ చేయనున్నట్లు చెప్పారు. ఇంతకుముందు పెద్దపెద్ద ఆర్డర్లు తీసుకున్నప్పటికీ.. రెగ్యులర్ ఫ్లీట్ డెలివరీ పార్టనర్లే అందించేవారని చెప్పారు. దీనివల్ల కస్టమర్ల అనుభవం తాము ఆశించిన స్థాయిలో ఉండేది కాదన్నారు. ఈ కొత్త వాహనాలు ఆ సమస్యకు చెక్ పెట్టనున్నాయని చెప్పారు. ఈ వాహనాలను ఇంకా మెరుగుపరచాల్సి ఉందని గోయల్ తెలిపారు. కూలింగ్ కంపార్ట్‌మెంట్లు, టెంపరేచర్‌ను సెట్ చేసుకునేందుకు వీలుగా హాట్ బాక్సులు వంటివి ఏర్పాటుచేయాల్సి ఉందన్నారు. కస్టమర్లు కోరుకున్నట్లుగా ఆహారాన్ని అందించాలన్నదే తమ ఉద్దేశమని పేర్కొన్నారు. గత నెల వెజిటేరియన్ ఫుడ్ డెలివరీకి ప్రత్యేకంగా 'వెజ్ ఫ్లీట్'ను జొమాటో లాంచ్ చేసింది. తొలుత వీరికి డ్రెస్ కోడ్ నిర్ణయించింది. సోషల్‌మీడియాలో వచ్చిన విమర్శల నేపథ్యంలో డ్రెస్ కోడ్‌ను తొలగించింది.




# నష్టాల్లోనే దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు.. నిఫ్టీ ఏ 22,186




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు భారత్‌పై ప్రభావం చూపుతున్నాయి. ఉదయం 9:27 గంటల సమయంలో సెన్సెక్స్ 335 పాయింట్లు నష్టపోయి 73,063 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 86 పాయింట్లు కుంగి 22,186 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.52 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో ఎం అండ్ ఎం, టైటన్, నెస్లే ఇండియా, మారుతీ, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. బజాజ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎన్‌టీపీసీ, ఇన్ఫోసిస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్, ఐసీఐసీఐ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, టీసీఎస్ షేర్లు అత్యధికంగా నష్టపోతున్న జాబితాలో ఉన్నాయి. అమెరికా మార్కెట్లు సోమవారం భారీ నష్టాలతో ముగిశాయి. నేడు ఆసియా ప్రధాన సూచీలు ప్రతికూలంగా కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్య ంలో ప్రపంచ మార్కెట్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 90.61 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. 'విదేశీ సంస్థాగత మదుపర్లు' సోమవారం నికరంగా రూ.3,268 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. 'దేశీయ సంస్థాగత మదుపర్లు' రూ.4,762.93 కోట్ల స్టాక్స్‌ను కొనుగోలు చేశారు.

# 'ఎక్స్'లో పోస్ట్ పెట్టాలంటే చెల్లించాల్సిందే..!



సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టులకు ఛార్జ్ చేయడానికి ఎలాన్ మస్క్ సిద్ధమయ్యారు. ఈ మైక్రోబ్లాగింగ్ సైట్‌లో కొత్త యూజర్లు చేసే పోస్ట్‌కు చిన్న మొత్తంలో ఫీజు చెల్లించాల్సి రావొచ్చని బిలియనీర్ వెల్లడించారు. 'బాట్స్' సమస్యను నివారణకు ఇది తప్పకపోవచ్చని సంకేతమిచ్చారు. 'ఎక్స్ డైలీ న్యూస్' ఖాతా నుంచి వచ్చిన ఓ ప్రశ్నకు బదులిస్తూ మస్క్ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. బాట్‌ల సమస్య నివారణ కోసం ప్రస్తుతం అమల్లో ఉన్న కృత్రిమ మేధ విధానాలు సమర్థంగా పనిచేయట్లేదని తెలిపారు. 'క్యాప్చా' వంటి పరీక్షలను చాలా సులువుగా అధిగమించగలుగుతున్నాయని చెప్పారు. కొత్త యూజర్లు ఫీజు చెల్లించకపోయినా ఎక్స్‌లో పోస్ట్ చేసేందుకూ అవకాశం ఇస్తామని మరొకరు అడిగిన ప్రశ్నకు మస్క్ బదులిచ్చారు. కానీ, అకౌంట్ క్రియేట్ చేసుకున్న తర్వాత కనీసం మూడు నెలలు వేచి చూడాలన్నారు. ఈ కొత్త విధానం ఎప్పుడు అమల్లోకి వస్తుందనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. అక్టోబర్‌లోనే 'ఎక్స్ సపోర్ట్' దీనిపై అప్‌డేట్ ఇచ్చింది. న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్‌లో కొత్త ఖాతాలకు ఏడాదికి డాలర్ ఛార్జీ వసూలు చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపింది. ఈ ప్రాంతాలకు చెందిన కొత్త యూజర్లు ఎక్స్‌లో పోస్ట్‌ను చూడగలరు. కానీ, రిప్లై, రీపోస్ట్, కొత్త పోస్ట్ రాయడం వంటి ఆప్షన్లు మాత్రం ఉండవు. దీన్నే ఇప్పుడు ఇతర ప్రాంతాలకూ విస్తరించే యోచనలో మస్క్ ఉన్నారు.

# కాకరకాయ పేరు చెప్పగానే చాలామంది విసుక్కుంటారు




చేదుగా ఉండడం వల్ల వాటిని తినేందుకు ఇష్టపడరు. కానీ ఇందులో శరీరానికి కావాల్సిన చాలా రకాల పోషక విలువలు లభిస్తాయి. కాబట్టి వాటిని తినడం వల్ల శరీరానికి కాపర్, విటమిన్ బి, ఆమ్లాలు, అసంతృప్తి కొవ్వులు లభిస్తాయి. ముఖ్యంగా కాకరకాయలను చలికాలంలో ఆహారంలో ఎక్కువగా వినియోగిస్తే వాతావరణ మార్పుల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షించేందుకు సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ వైరల్, యాంటీ బయోటెక్ గుణాలు అంటువ్యాధుల నుంచి శరీరాన్ని కాపాడేందుకు కీలక పాత్ర పోషిస్తాయి. కాబట్టి చలికాలంలో ఎక్కువగా ఆహారంలో కాకరకాయలు వినియోగించాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**కాకరకాయ ప్రయోజనాలు:**

1. వాతావరణంలో మార్పుల కారణంగా శరీరంలో కూడా మార్పులు సంభవించే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా మధుమేహంతో బాధపడుతున్న వారికి వాతావరణంలో తేమ కారణంగా షుగర్ లెవెల్స్ పెరిగే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ఈ సీజన్ లో వీరు తప్పకుండా శరీరంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. షుగర్ లెవెల్స్ నియంత్రించుకోవడానికి కాకరతో తయారుచేసిన రసాన్ని తీసుకోవాలి. ఇలా చలికాలంలో క్రమం తప్పకుండా ఈ రసాన్ని తీసుకోవడం వల్ల రక్తంలోని చక్కెర పరిమాణాలు సులభంగా తగ్గుతాయి. అంతేకాకుండా శరీరంలోని ఐరన్ లోపం కూడా దూరమవుతుంది. 2. వివిధ ఆహార పలవాట్ల వల్ల చాలామందిలో చెడు కొలస్ట్రాల్ విచ్చలవిడిగా పెరిగిపోతోంది. దీని కారణంగా ఊబకాయం జీర్ణక్రియ వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇంకొందరిలో కాలేయం కూడా దెబ్బతింటోంది. అయితే ఈ సమస్యలన్నింటికీ చెక్ పెట్టడానికి కాకర రసం సహాయప డుతుంది. ఇందులో ఉండే గుణాలు శరీర రోగనిరోధక శక్తిని పెంచి పై వ్యాధుల నుంచి సులభంగా ఉపశమనం కలిగిస్తున్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా చలికాలంలో వచ్చే అంటూ వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షించేందుకు సహాయపడుతుంది. 3. చలికాలంలో వాతావరణంలో తేమ పరిమాణాల్లో మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. చర్మం పొడిబారడం ఇతర అంటూ వ్యాధులు వచ్చే ఛాన్స్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఈ క్రమంలో ఎన్ని జాగ్రత్తలు పాటించిన వాటి భారీనా పడక తప్పదు. కాబట్టి జాగ్రత్తలు పాటిస్తూనే ఇంటి చిట్కాల నుంచి ఉపశమనం పొందడం చాలా మంచిది. అంటువ్యాధులు, చర్మ సమస్యల నుంచి ఉపశమనం పొందడానికి కాకర రసం కీలకపాత్ర పోషిస్తుంది. ఇది దెబ్బతిన్న చర్మాన్ని కూడా రిపేర్ చేయడానికి సహాయపడుతుంది.

# ఫ్రీజర్‌లో పెట్టకూడని ముఖ్యమైన వస్తువులు ఇవే..!!




మర్చిపోయి కూడా పెట్టొద్దు.. మనలో చాలా మంది కావాల్సిన ఆహారపదార్థలు, వస్తువులు చౌకగా లభిస్తున్నాయంటే.. ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటారు. అయితే, కరోనా అనంతర కాలంలో చాలా మందిలో ఇలా కొనుగోలు, నిల్వ చేసే అలవాటు పెరిగింది. దీని ప్రకారం, వివిధ కంపెనీలు పెద్ద నిల్వ స్థలంతో ఫ్రిజ్ ఫ్రీజర్‌లను తయారు చేసి సరఫరా చేస్తున్నాయి. దీని వల్ల జనాలు కూడా కావాల్సినవన్నీ ఎక్కువ మొత్తంలో కొని ఫ్రీజర్ పెట్టేసుకుంటుంటారు. అయితే, ఫ్రీజర్ లో ఏ వస్తువులు పెట్టాలి, ఏది పెట్టకూడదు అనే విషయంలో చాలా మందికి స్పష్టత రావడం లేదు. కాబట్టి ఫ్రీజర్‌లో నిల్వ చేయగల ఉత్పత్తుల గురించి వివరంగా తెలుసుకుందాం..పాల ఉత్పత్తులు..మన ఇళ్లలో పాలను లీటర్లలో కొంటాం. కానీ చాలా మంది దీనిని ఫ్రీజర్ దిగువన ఉన్న ట్రేలో ఉంచుతారు. కానీ అది ఫ్రీజర్ క్రింద ఉన్నందున, పాలు, పాల ఉత్పత్తులు సులభంగా స్తంభింపజేస్తాయి. వీటిని తింటే రకరకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువ. కాబట్టి వాటిని ఎక్కువ సమయం ఫ్రీజర్‌లో ఉంచకుండా చూసుకోండి. పండ్లు ..ఫ్రిజ్‌లో పండ్లను ఎప్పుడూ నిల్వ చేయవద్దు. అలాగే, ఫ్రీజర్ దగ్గర ట్రేలో పెట్టకూడదు. అవి మంచులో గడ్డకట్టినట్లయితే, పండ్ల నుండి మనకు లభించాల్సిన పోషకాలు ఏవీ లభించవు. అదేవిధంగా, పండు పై భాగాల రుచి కూడా మారుతుంది. ఎండుద్రాక్ష, అంజీర్, నారింజ మొదలైనవి కావాలనుకుంటే ఫ్రీజర్‌లో ఉంచవచ్చు. సాస్..నేడు వివిధ భారతీయ వంటకాల్లో సాస్‌లు వ్యాపించాయి. టొమాటో సాస్, చిల్లీ సాస్ లేకుండా వంట పూర్తి కాదు. అందుకే సాస్ బాటిల్ కొని ఫ్రిజ్ లో భద్రపరచడం చాలామందికి అలవాటు. కానీ, సాస్‌లను శీతలీకరించడం వల్ల వాటి షెల్ఫ్ జీవితాన్ని పొడిగించదు. కాబట్టి ఫ్రీజర్‌లో ఉంచడం వల్ల ప్రయోజనం ఉండదు. బహుశా అంతకు మించి ఫ్రీజర్ లో పెడితే ఆ మిక్స్ డ్ పదార్థాలు విడిపోయి ఆరోగ్యానికి ప్రమాదంగా మారే అవకాశం ఉంది. పాకెట్ వస్తువులు..బ్యాగ్డ్ కాఫీ, నూడుల్స్ వంటి ఆహారాలను ఎప్పుడూ ఫ్రీజర్‌లో ఉంచకూడదు. కాఫీ పొడి ప్యాకెట్‌ను ఫ్రీజర్‌లో ఉంచడం వల్ల దాని రుచి మారుతుంది. వాసన ఉండదు. మీరు ఇన్‌స్టంట్ కాఫీ పౌడర్‌లో వేస్తే, అది చాలా చిన్నది. ఇది ఘనీభవిస్తుంది. గడ్డకట్టుకుపోతుంది.. పనికిరాకుండా పోతుంది. అదేవిధంగా ఫ్రీజర్‌లో ఉంచిన నూడిల్స్ ఉత్పత్తులు చల్లబడి మృదువుగా మారుతాయి. దాన్ని కూడా ఉపయోగించలేరు. ధాన్యాలు..కొంతమంది ఫ్రైజ్‌లో వేయించిన పదార్థాలు, తృణధాన్యాలు ఉంచడం మనం చూశాం. కాబట్టి ప్రమాదం లేనప్పటికీ, ఆ పదార్థాల కరకరలాడే రుచి పూర్తిగా పోతుంది. అలాగే ఫ్రీజర్ లో నుంచి బయటకు తీసిన వెంటనే ఉడికించకూడదు. పదార్థాలు గది ఉష్ణోగ్రతకు వచ్చిన తర్వాత వండడానికి, తినడానికి ఉపయోగించాలి. పైన పేర్కొన్న వస్తువులే కాకుండా, ఫ్రీజర్‌లో ఉంచే వస్తువులు ఇక్కడ ఉన్నాయి. ఆకుకూరలు, ఫైబర్ అధికంగా ఉండే కాలీఫ్లవర్, బెల్ పెప్పర్స్, మాంసాలు, పసుపు, సాల్టెడ్ చేపలను ఉదారంగా ఫ్రీజర్‌లో ఉంచవచ్చు. అదేవిధంగా చాలా మంది అల్లం గ్రైండ్ చేసి ఫ్రీజర్‌లో భద్రపరుచుకుంటారు. వీలైతే 7 రోజుల్లోగా ఖాళీ చేయండి.

# భారత్ బంద్‌కు అన్ని వర్గాల వారు సహకరించాలి



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఆగస్టు20(అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు మాల మహానాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు.దోసల చంద్రం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి నాయకులు మల్యాల రాజవీర్ పిలుపు మేరకు సిరిసిల్ల జిల్లాలో అన్ని దుకాణదారులు వ్యాపారస్తులు అందరు సహకరించాలని పిలుపునిచ్చారు. వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నిరసిస్తూ ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ఆదేశాల మేరకు మాల మహానాడుఆఫ్ ఇండియా మరియు ఇతర సంఘాలు కలుపుకొని ఈ నెల 21వ తేదీన భారత్ బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని మాల సోదరులు ఉద్యోగులు మేధావులు విద్యార్థులు నాయకులు మన హక్కుల కోసం పోరాటం చేయాలని దోసల చంద్రం పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గీకరణ వద్దు కలిసి ఉంటే ముద్దు అని నినాదంతో దళితులంతా ఏకమై వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద వైఖరి ఎండగట్టాలని వర్గీకరణ పేరుతో రిజర్వేషన్లు ఎత్తేయాలని కేంద్రం కుటిల రాజకీయాలు చేస్తుందని వాటిలో భాగంగానే దళితులను విభజించి పాలించాలని చూస్తుందని ఎట్టి పరిస్థితుల్లోనూ దళితులంతా ఏకతాటిపై ఉండాలని 21వ తేదీన జరిగే భారత్ బంద్ కు అన్ని వర్గాల వారు వ్యాపారాలు విద్యాసంస్థలు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలియజేషర్ ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏగదండి స్వామి.మల్యాల రాజవీర్.బండ రమేష్.జిల్లా నాయకులు ఏడ బోయిన రాజు.బారాధన్ రాజ్.జేల్లా బూదయ్య. మండల అధ్యక్షులు లక్కం బాబు.అధికార ప్రతినిధి పిట్ల రఘు.గౌరై కిషోర్.బోగన్న గారి రాజనర్స్.ఎగదండి రవి.దోసల రామచంద్రం.దోసల శంకర్.దాసరి చంద్రం. జీడి రమేష్.గాదం సంకీర్తన్.తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు




**కరీంనగర్/ చిగురుమామిడి /ఆగస్టు 20 అక్షరం న్యూస్:** భారత దేశ ప్రధాన మంత్రిగా పరిపాలనలో గొప్ప సంస్కరణలు,విధానాలు అమలు చేసి రాజకీయాల్లో రాజీవ్ గాంధీ తనదైన ముద్ర వేశారని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి కొనియాడారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో దివంగత ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... ప్రధాన మంత్రి గా రాజీవ్ గాంధీ దేశానికి సేవలు అందించారని తన పాలనలో నాడు తీసుకున్న నిర్ణయాలు ను నేటికి సమాజం కూడా అభినందిస్తున్నారని ఆయన అన్నారు. 18సం యువత కు ఓటు హక్కు కల్పించడం తో పరిపాలకులను నిర్ణయించుకునే అవకాశం,సాంకేతిక విప్లవం,అంతర్జాతీయ సంబంధాలు,పోలియో వాక్సిన్ వినియోగం,స్థానిక సంస్థలకు 73,74 రాజ్యాంగ చట్టం ద్వారా నేరుగా నిధులు రావడం లాంటి గొప్ప నిర్ణయాలు అందించింది రాజీవ్ గాంధీ గారే అని అలాంటి మహా నాయకుడిని ఉగ్రవాదుల చర్యలతో కోల్పోవడం దేశానికి తీరని లోటుగా మారిందని కంది తిరుపతి రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు షాబొద్దీన్, బిసీ సెల్ అధ్యక్షుడు పొన్నం సంపత్, చిన్న ముల్కనూరు రామంచ సుందరగిరి బొమ్మనపల్లి కొండాపూర్ పిచుపల్లి గ్రామశాఖల అధ్యక్షులు పూదరి వేణుగోపాల్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రమణయ్య వంటకాల సంపత్ రెడ్డి ఎనగందుల లక్ష్మణ్ పీచు మల్లారెడ్డి మండల మీడియా సెల్ అధ్యక్షులు బోయిని వేణుగోపాల్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మిట్టపల్లి ఆదర్శ్ యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుంతలుగా మారిన రోడ్లపై..
# ప్రయాణం నరకం



**- వెంటనే అధికారులు మరమ్మతులు చేపట్టాలి**

**- బిజెపి నాయకులు బోదాసు స్వామి**

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఆగస్టు20 (అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారి రోడ్డుపై బస్టాండ్ ప్రాంతంలో ఏర్పడిన గుంతలుగా మారడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.తారు తేలి గుంతలుగా మారిన రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారిందని బిజెపి నాయకులు బుద్ధ స్వామి అన్నారు ఆ రోడ్లపై వెళ్లడానికి ప్రజలు నానా ఇబ్బందులు పడుతతున్నరు కనీసం ప్యాచ్‌వర్క్‌లు కూడా చేయడం లేదు.

మధ్య ఏర్పడిన గుంత ప్రాణాంతకంగా మారింది.గుంతను తప్పించే వెళ్లే క్రమంలో ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొడుతున్నారు.గుంత నుంచి వాహనాలను తీస్తే పడిపోతున్నారు.అలాగే రోడ్డులో కూడా తారు తేలిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అధికారులు నిర్లక్ష్యం వల్ల రోడ్లపై ఏర్పడిన గుంతలకు కనీసం ప్యాచ్ వర్క్ ద్వారా తాత్కాలిక ఉపశమనం కలిగించాలి.

కనీసం మట్టి పోసి అయినా తాత్కాలికంగా ఇబ్బందులు తొలగించాలి.అధికారులు స్పందించి రోడ్లపై గుంతలను పూడ్చివేయించాలని బోధసు స్వామి.ప్రజలు.కోరుతున్నారు.

## వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 20(అక్షరం న్యూస్):** సీజనల్ వ్యాధుల దృష్ట్యా పీహెచ్సీలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అహ్మద్ సూచించారు. మండలంలోని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఆరోగ్య మహిళ వైద్య సదుపాయాలను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నందున, రక్త నమూనా పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. వ్యాధుల నివారణ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో ఆస్పత్రి వైద్యాధికారులు డాక్టర్ రెహమాన్, డాక్టర్ రుబీనా, వైద్య సిబ్బంది ఉన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఆగస్టు 2 అక్షరం న్యూస్:** ఆధునిక భారత రూపకర్త, ఐటి విప్లవ పితామహుడు, మాజీ ప్రధానమంత్రి భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 80 వ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు పేదరిక నిర్మూలన, కమ్యూనికేషన్, టెక్నాలజీ రంగాలకు గట్టి పునాదులు వేశారని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కోసం పాటుపడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతకు ప్రతి ఒక్కరు తమవంతుక కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సొన్నాయి టెంకం శివరామకృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీస రాజు, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, ఎనగంటి రవి, సబ్బని రాజమల్లు, ఆషాడపు సురేష్,జిన్న రామచంద్రారెడ్డి,వడ్లూరి సాగర్, కల్వల శ్యామ్, నేదురి రమేష్, తాండ్ర మల్లయ్య,గోవర్ధన్, మల్లేష్, బండి శ్రీధర్,మోటం రాజశేఖర్,రామచంద్రం, చింతల ప్రకాష్,రాసకట్ల చంద్రమౌళి,రాస మల్ల ఇస్తారి, తుండ్ల రాజు, చెవుల రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఆగస్టు 20:** దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని మండలంలో కాంగ్రెస్ నాయకులు మం గళవారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆయ న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, కడారి రవి, తోటకూరి రమేష్, పేర్నె రవి, నీలం యువరాజ్, విక్రం, ఐలమల్లు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లో వోల్టేజి సమస్యను త్వరలో పరిష్కరిస్తాం

**- డి ఇ లక్ష్మీనారాయణ రెడ్డి**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఆగస్టు 20:** మండలంలోని కంచనపల్లి విద్యుత్తు సబ్-స్టేషన్ పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్తు సమస్యలపై గ్రామస్థులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన విద్యుత్తు శాఖ అధికారులకు రైతుల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎన్పీడీసీఎల్ డిఈ లక్ష్మీనారయణ రెడ్డి మంగళవారం కం చనపల్లి విద్యుత్తు సబ్-స్టేషన్ కు వెళ్లి విద్యుత్తు సరఫరాపై రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వారిని స్వయంగా అడిగి తెల సుకున్నారు. ఈ సందర్భంగా డిఈ లక్ష్మీనారయణ రెడ్డి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తును అందించడానికి ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయడంతో పాటు గృహోపకార విద్యుత్తు వినియోగదారులకు విద్యుత్తు సరఫరాలో ఎలాంటి ఆటంకాలు కలుగకుండ చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యవసాయరంగంకు సరఫరా చేసే విద్యుత్తుతో పాటు గ్రామాలకు సరఫరా చేసే విద్యుత్తులో లో-వోల్టేజీ సమస్య తలెత్తకుండ ఏవీ స్విచ్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్య క్రమంలో ఏడిఇ మనోహర్ రెడ్డి, ఎఇ రాహుల్, సోమయ్య, వీరస్వామి, రైతులు రాపోలు రామ్మూర్తి, ఓరుగంటి మనోహర్, కారంపూడి వెంకటనర్సు, రాజేందర్, హరీష్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు పౌష్టిక ఆహార పంపిణీ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 20 :** లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో 320 ఎఫ్ జిల్లా పూర్వ గవర్నర్ లయన్ డాక్టర్ లవకుమార్ జన్మదినం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాలలో క్రీడాకారులకు పౌష్టిక ఆహారం (పండ్లు, కోడిగుడ్డు)పంపిణి చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు లయన్ కందుల అనిల్ కుమార్ తెలిపారు. యువతకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యనికి మేలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ప్రదీప్, కోశాధికారి రాజు గౌడ్, పూర్వ అధ్యక్షులు లక్ష్మణ్, శంకర్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి ఆగస్టు 20 అక్షరం ప్రతినిధి:** శేరిలింగంపల్లి నియోజకవర్గ భారత దేశ 7వ ప్రధాని 80వ జయంతి పుట్టిన రోజును పురస్కరించుకుని గంగారాం గ్రామంలో వారి విగ్రహానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ఎం.బి.సి చైర్మన్ జేరిపేటి జైపాల్ తో కలిసి నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐటిలో హైదరాబాద్ నిలబడడానికి ముఖ్యకారకులు రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన సంస్కరణలే అని గుర్తుచేశారు, మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హత్య తరువాత, రాజీవ్ గాంధీ 40 సంవత్సరాల వయస్సులో భారతదేశానికి అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రి అయ్యాడని, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వారు చేసిన సేవలు యువతకు ఎంతో మార్గదర్శనంగా నిలుస్తూ రాజకీయాలో రణించేలా చేస్తుందని అన్నారు. దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు దేశ ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుని నేడు ప్రపంచ దేశాలకు పోటీ ఇచ్చే స్థానంలో ఉందని, భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దేశానికీ చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తుచేసుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం.. దళిత రత్న డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య



**జ్యోతి నగర్ ఆగస్టు 20 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ :** చిరంజీవి పుట్టినరోజు పురస్కరించుకొని సామాజిక కార్యకర్త డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య గోదావరిఖనిలోని ప్రభుత్వాసుపత్రిలోని బ్లడ్ బ్యాంకులో మంగళవారం బిబిలి పాజిటివ్ రక్తాన్ని దానం చేశారు.. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా తన స్టాలిన్ .ఇంద్ర.. సినిమాల్లో ఎన్నో సందేశాత్మక చిత్రాలు ఇచ్చి గత 30 సంవత్సరాల నుంచి చిరంజీవి అభిమానులు తో పాటు తాను కూడా అభిమానిగా 63 సార్లు రక్తదానం చేయడం జరిగిందని. రేపు ఎల్లుండి కూడా బ్లడ్ బ్యాంకులో తన స్నేహితులు చిరంజీవి అభిమానులు రక్తం ఇవ్వడానికి ముందుకు వస్తున్నారని దళిత రత్న డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య అన్నారు. రక్తదానం చేసిన శంకర్ను కూడా ప్రత్యేకంగా అభినందించారు.. బ్లడ్ బ్యాంకు విద్యార్థులు సంపత్ స్టాఫ్ నర్స్ అపర్ణ పాల్గొన్నారు.

## శాలపల్లి మల్కాపూర్ రోడ్లను బాగు చేయరా ఇక

**జ్యోతి నగర్ ఆగస్టు 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** జాతి ప్రయోజనాల కోసం శాలపల్లి మల్కాపూర్ గ్రామాల ప్రజలు వందల ఏకరాల భూములను అరకొర ధరలకు ధారాదత్తం చేస్తే భూ నిర్వాసిత మరియు ప్రభావిత ప్రాంతాల పట్ల కనీస సౌకర్యాలు కల్పించలేని మహారత్న ఎన్టీపీసీ కంపెనీకి సిగ్గు చేటు అని కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మహమ్మద్ రహీం అన్నారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన ఎవరు పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అటుషాలపల్లి రోడ్డు ఇటు మల్కాపూర్ రోడ్డు పరిస్థితి దయనీయంగా తయారయ్యాయని ఆయన అన్నారు. ఈ రోడ్ల వెంట నడవడానికి చాలా ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. గ్రామంలో రోడ్ల పరిస్థితి కూడా దయనీయంగా తయారైందని చెప్పారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన అనేక సమస్యలకు నిలయంగా ఉన్న 5వబిడివిజన్ పరిధిలోని ప్రధాన సమస్యలు పరిష్కారం చేయాలని ఇట్టి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కి విజ్ఞప్తి చేశారు.





# దివ్యాంగ విద్యార్థులు జాతీయ స్కాలర్షిప్ కొరకు సకాలంలో దరఖాస్తులు సమర్పించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ఆగస్టు 31 లోపు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు, అక్టోబర్ 31 లోపు పోస్ట్ మెట్రిక్, టాప్ క్లాస్ స్కాలర్షిప్ దరఖాస్తు సమర్పణకు గడువు**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -20 అక్షరం న్యూస్:** జిల్లాలోని అర్హులైన దివ్యాంగ విద్యార్థులు ఉన్నత విద్య కొరకు జాతీయ స్కాలర్షిప్ కోసం దరఖాస్తు సకాలంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా శిశు దివ్యాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ క్రింద దివ్యాంగుల సాధికారత విభాగం ద్వారా జాతీయ స్కాలర్షిప్ పోర్టల్ నందు దివ్యాంగుల ఉన్నత విద్యకు మూడు రకాల స్కాలర్షిప్ లు అందించడం జరుగుతుందని, 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థులకు ప్రీమెట్రిక్ స్కాలర్షిప్, ఇంటర్ నుంచి పిజి వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్, గ్రాడ్యుయేషన్/పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ లేదా డిప్లమా కోసం టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్షిప్ అందిస్తామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరానికి ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ , టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్షిప్ నూతన లేదా రెన్యువల్ దరఖాస్తులు www.scholorships.gov.in లేదా www.depwd.gov.in వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులు తమ దరఖాస్తులు సమర్పించేందుకు ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ కోసం ఆగస్టు 31 ,2024 వరుకు, పోస్ట్ మెట్రిక్ , టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ కోసం అక్టోబర్ 31 ,2024 వరకు గడువు ఉందని , ఇతర వివరాల కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం సమీకృత జిల్లా కలెక్టరేట్ రూమ్ నెంబర్ 114 నందు నేరుగా లేదా సెల్ నెంబర్ 9440852495 నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్‌కు గురైన సంగమేశ్వర్



**మద్నూర్ /ఆగస్టు 20 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** కాంగ్రెస్ పార్టీలో ఉండి గ్రూపు రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కార్యాచరణ చేపట్టిన మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్ కు పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని పార్టీ మండల అధ్యక్షులు దారస్వార్ సాయిలు ప్రెస్ మీట్ ద్వారా తెలిపారు. మంగళవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశం ఏర్పార్చడం జరిగింది. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు దారస్వార్ సాయిలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల యొక్క అభిప్రాయాలను తెలుసుకొని పార్టీ ఆదిష్టణం కు ఉన్నటువంటి విషయాన్నీ తెలియజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కార్యక్రపాలకు వ్యతిరేకం గా పనులు చేస్తున్న సంఘమేశ్వర్ కు కాంగ్రెస్ పార్టీ నుండి తొలగించడం జరిగిందని తెలిపారు. ఇప్పటి నుండి సంగమేశ్వర్ కు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధాలు ఉండవని తెలిపారు. సంగమేశ్వర్ ను కాంగ్రెస్ పార్టీ నుండి తొలగించడం తో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. మద్నూర్ కేంద్రంలో టపాకాయలు పేల్చి సంబురాలు నిర్వహించడం జరిగింది. ఇప్పటి నుండి అన్ని వర్గాల వారు కలిసి మెలిసి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఉమ్మడి మండలాలు మద్నూర్, డో%శీ%గ్లీ కార్యకర్తలు ఎమ్మెల్యే కాంతారావు కు కలిసి మిఠాయిలు తినిపించి ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షుడు సాయిలు, మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్, చౌలవార్ హన్మాండ్లు, యుత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష్య ఎన్నికల ప్రతినిధి హన్మంత్ యాదవ్, కొడ్చిరా మాజీ సర్పంచ్ సంతోష్ పటేల్, మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ వాటనల్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామ్ పటేల్, జావీద్ పటేల్, మాజీ ఎంపీపీ రాములు, కుషాల్ రచ్చ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివాజి రాథోడ్, అమూల్, మాధవ్ పటేల్ , గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రుద్ర హెూమం..

**- హెూమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 20(అక్షరం న్యూస్):** ప్రసిద్ధ శైవ క్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా అఘోర పాశుపత రుద్ర హెూమం మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వీరభద్రుడి నక్షత్ర దీక్షను స్వీకరించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రుద్ర హెూమంలో పాల్గొన్నారు. మొదటగా వేద పండితులు గణపతి పూజతో హెూమాన్ని ప్రారంభించి, వర్ధిని శివ కుంభంలో ఆవాహన చేసి, ఆవరణ దేవతార్చన కుంభ సంస్కారం, లక్ష్మీ గణపతి హెూమం, మూల మంత్రాలు, ఆవరణ హెూమాలు, యజ్ఞాలు పూర్తిచేసి, అఘోర పాశుపత రుద్రహెూమం, పంచసూక్త హెూమాలు, మహా పూర్ణాహుతి, అగ్ని ఉద్వాసన నిర్వహించారు. అనంతరం వీరభద్ర స్వామికి కుంభాభిషేకం, బిల్వపత్రములచే లక్ష బిల్వార్చన, మహా మంగళహారతి నిర్వహించారు. హెూమం పూర్తయిన అనంతరం వేద పండితులు, అర్చకులు మంత్రి పొన్నం ప్రభాకర్ కి తీర్థ ప్రసాద వితరణ, మహదాశీర్వచనం అందించారు. రుద్ర హెూమంలో పాల్గొన్న వారికి భోగభాగ్యాలు, సుఖ సంతోషాలు, సమస్త బాధలు తొలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పి. కిషన్ రావు, ఉప ప్రధానార్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, అర్చకులు శ్రీకాంత్, రమేష్, వినయ్ శర్మ, సందీప్ కుమార్, వీరభద్రయ్య, శరత్చంద్ర, శివకుమార్, శ్రావణ్, నక్షత్ర దీక్ష స్వాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# అర్హులైన రైతులందరికి రుణమాఫీ

**- జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్**

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ):** ఆగస్టు 20: అర్హులైన రైతులందరికి రుణమాఫీ వర్తిస్తుందని జిల్లా వ్యవసాయాధికారి వి. వినోద్ కుమార్అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ప్రభుత్వం రైతులకు ప్రకటించిన రూ.2 లక్షల రుణమాఫీ కాని రైతునుంచి మంగళవారం దరఖాస్తులను స్వీకరించే కార్యక్రమానికి డిఏవో వినోద్ కుమార్ హాజరై రైతులనుద్దేశించి మాట్లాడారు. ఆధార్ కార్డు తప్పులు, ఆధార్ కార్డులో పేరు, లోన్ ఖాతాలో పేరు మధ్య ఏర్పడిన లోపాలతో కొందరు రైతులకు రుణమాపి నిలిచిపోయిందని, అర్హులైన రైతులందరికి రుణమాఫీ వర్తింపజేయడానికే దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. రుణమాఫీకి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు ఉన్నప్పటికి రుణమాఫీ కాని రైతుల నుం దరఖాస్తులను తీసుకునే కార్యక్రమం మొదటి రోజున 71 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు ఎవో శ్రీనివాస రెడ్డి తెలి పారు. కార్యక్రమంలో ఎఇవోలు కల్పన, కళ్యాణి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609